జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

కృష్ణ | ఆదివారం 11 అక్టోబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :268 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# నవంబర్ 15 నాటికి
# ఎన్నికలు పూర్తి



- అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదే
- స్థానిక ఎన్నికలకు ముఖ్యమంత్రి చంద్రబాబు డెడ్‌లైన్ ఫిక్స్ చేశారు
- గెలుపు టార్గెట్ 100 శాతంగా నిర్ణయించారు
- నవంబర్15 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి, పాలనపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.
- కేబినెట్ భేటీ ముగిశాక సహచర మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చలు

**అమరావతి**

స్థానిక ఎన్నికలకు ముఖ్యమంత్రి చంద్రబాబు డెడ్‌లైన్ ఫిక్స్ చేశారు. గెలుపు టార్గెట్ 100 శాతంగా నిర్ణయించారు. నవంబర్ 15 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి, పాలనపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కూటమి పార్టీల సమన్వయం వరకు ఎన్నికల వ్యూహంపై కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొంటూనే నియోజకవర్గాల అభివృద్ధికి నిధుల విడుదలపైనా కీలక ప్రకటన చేశారు. కేబినెట్ భేటీ ముగిశాక సహచర మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సన్నద్ధత, - మిగతా3లో



## మొగాంబో మోదీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారు

- చేసిన నేరాలకు మూల్యం చెల్లించాల్సిందే'
- చెన్నైలో జరిగిన ఛాత్రోన్ కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశంలో ప్రజల గొంతులను అణచివేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- గత 15 ఏళ్లుగా ఆయన సాగిస్తున్న నాటకం ముగింపు దశకు చేరుకుంది



## గెలిస్తే నిజాయతీ ఓడితే అవకతవకలా

- ఈసీకి మద్దతుగా 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్‌ల బహిరంగ లేఖ
- భారత ఎన్నికల సంఘానికి, సర్ ప్రక్రియకు మద్దతుగా 124 మంది సభ్యుల మాజీ ఐఏఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల బృందం ఒక బహిరంగ లేఖను విడుదల
- ఎలాంటి సరైన ఆధారాలు లేకుండా ఓట్ల చోరీ జరిగిందని, ఎన్నికల రిగ్గింగ్ అని ఆరోపణలు చేయడం సరికాదు



## పార్టీ అభ్యర్థులకు లీగల్ సెల్ రక్షణ
## కవచంలా నిలవాలి

- స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమైన దశలోకి వెళ్తున్నాయి
- పార్టీ లీగల్ సెల్ ఇక సాధారణ అనుబంధ విభాగంగా కాకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని న్యాయపరంగా పర్యవేక్షించే వ్యవస్థగా పనిచేయాలి
- రాష్ట్రంలో చట్టాలు, నిబంధనలు, ఎన్నికల వ్యవస్థలు ఉన్నప్పటికీ అవి సక్రమంగా అమలవడం లేదు
- 2024 ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు, దాడులు, వేధింపులు జరిగాయని, అలాంటి పరిస్థితుల్లో లీగల్ సెల్ కార్యకర్తలకు అండగా నిలిచింది
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

## నలుగురు మాజీ సీఎంలు, 7వేల మంది అరెస్ట్

- దిల్లీలో ఉద్రిక్తతకు దారితీసిన సీజేపీ నిరసన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీజేపీ చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారితీశాయి
- నిరసనల్లో పాల్గొనేందుకు వచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## అక్టోబర్ 2028 నాటికి
## రాజధాని పూర్తి చేయడమే లక్ష్యం



- ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో స్థానిక ఎన్నికలను పెండింగ్ లో పెడుతున్నాం
- అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని నారాయణ ఆదేశాలు
- ఐకానిక్ టవర్ల పనులను పరిశీలించిన మంత్రి నారాయణ



## విమానంలో పైలట్ స్మిత్‌పై దాడి కేసు నమోదు చేసిన ఎన్ఐఏ

- విమానం గాల్లో ఉండగానే కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌పై కో పైలట్ కత్తితో దాడి చేసిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించింది.
- ఘటన వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా అనే అంశాన్ని కూడా ఎన్ఐఏ పరిశీలించనుంది.

# ప్రకృతి సేద్యంలో దేశంలోనే
# ఏపీ అగ్రస్థానం

- ప్రకృతి సేద్యంలో ఏపీ నంబర్ 1, 25 లక్షల మంది రైతులు లక్ష్యం: సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులను భాగస్వాములను చేయడమే లక్ష్యం
- రసాయనాలతో పోలిస్తే ప్రకృతి సాగుతో 47 శాతం పెరిగిన రైతుల ఆదాయం
- రసాయన ఎరువుల వాడకం తగ్గించినందుకు కేంద్రం నుంచి రూ.218 కోట్ల ప్రోత్సాహకాలు
- జీవామృతం తయారీ కోసం రాష్ట్రంలో మరిన్ని గోకులాలు నిర్మిస్తామని వెల్లడి



**అమరావతి**

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతం చేయడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులను ప్రకృతి సేద్యం వైపు ప్రోత్సహించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రకృతి సేద్యం, ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన (పీఎండీఎస్)పై ఆయన శనివారం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు, రైతులు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2016లో కేవలం 40 వేల మంది రైతులతో ప్రారంభమైన ఈ ప్రస్థానం నేడు 17.73 లక్షల మందికి చేరిందన్నారు. కొందరు గతంలో ఇది విజయవంతం కాదని దుష్ప్రచారం చేసినా, రైతులు అద్భుతమైన ఫలితాలు సాధించారని కొనియాడారు. రసాయన ఎరువులతో భూసారం క్షీణించి, సాగు ఖర్చులు పెరిగి రైతులకు భారం అవుతోందన్నారు. కానీ ప్రకృతి సేద్యం ద్వారా పెట్టుబడి వ్యయం తగ్గి ఆదాయం గణనీయంగా పెరుగుతోందని వివరించారు. "రసాయన ఎరువులతో పోలిస్తే ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు సగటున 47 శాతం మేర ఆదాయం పెరిగింది. పత్తి పంటలో 96 శాతం, కందుల్లో 87 శాతం నికర ఆదాయం లభించింది. తీవ్రమైన కరవు పరిస్థితులను సైతం తట్టుకుని ఈ విధానంలో మంచి దిగుబడులు వస్తున్నాయి," అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి - మిగతా3లో

## పాకిస్థాన్‌లో మరో దారుణం..

- క్రైస్తవుడి ఇల్లు, షాప్‌కు నిప్పు.. 35 కుటుంబాల వలస
- పాకిస్థాన్‌లో క్రైస్తవుడిపై దైవదూషణ ఆరోపణలు
- ఆగ్రహంతో ఇల్లు, దుకాణాన్ని తగలబెట్టిన ముస్లిం మూక
- భయంతో 35కు పైగా క్రైస్తవ కుటుంబాలు గ్రామం విడిచి పరారీ
- భారీగా పోలీసుల మోహరింపు, దర్యాప్తు ప్రారంభం
- దైవదూషణ చట్టాల దుర్వినియోగంపై తీవ్ర ఆందోళన



# మద్యం దుకాణాలు గెజిట్ ప్రకటనకు సంబంధించిన వివరాలు

**నంద్యాల:అక్టోబర్=10 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లాలో మద్యం దుకాణాల రెన్యూవల్ గడువు ముగిసిన నేపథ్యంలో, కొన్ని సాంకేతిక కారణాల వల్ల మరియు ఆన్‌లైన్ లావాదేవీలలో తలెత్తిన ఇబ్బందుల వల్ల మిగిలిపోయిన దుకాణాల కోసం ఈరోజు (10.10.2026 తేదీన) గెజిట్ విడుదల చేయడం జరుగుతోందని నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి తెలిపారు.

**ముఖ్యమైన వివరాలు:**

ఓపెన్ కేటగిరీ మద్యం దుకాణాలకు గెజిట్ నంబర్:155 ద్వారా దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నామని పేర్కొన్నారు.

మద్యం దుకాణాల వివరాలు

సిరివెళ్ల మండలం - 1

ఆళ్లగడ్డ రూరల్ -1

**దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నామని పేర్కొన్నారు.**

దరఖాస్తు చేసుకునే విధానం గడువు: ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మరియు హైబ్రిడ్ మోడ్‌లలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంది ఈ దరఖాస్తులను ఈ నెల 19వ తారీఖు అర్ధరాత్రి 12:00 గంటల వరకు ఎలాంటి నిరభ్యంతరంగా వేసుకోవచ్చును. రాజకీయ లేదా ఇతర ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అవాస్తవ ప్రచారాలను నమ్మవద్దని హెచ్చరించడం జరిగింది. దరఖాస్తుల ప్రక్రియకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే మీ సమీపంలోని స్టేషన్‌కు లేదా నంద్యాల కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి తగిన ఆధారాలతో తెలుసుకోవచ్చు.



**డ్రా వివరాలు:**

21వ తారీఖు ఉదయం 8:00 గంటలకు పూర్తిగా పారదర్శక విధానంతో కలెక్టర్ గారి స్వహస్తాలతో ఈ డ్రా తీయబడుతుంది. మీకు ఈ సమాచారంలో ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కార్యాలయంలోను లేదా నంద్యాల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, కోవెలకుంట్ల, బనగానపల్లె, డోన్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లలోనూ వివరాలు తెలుసుకువచ్చు...

# గుండె నిబ్బరంతో ప్రపంచ వేదికపైకి!

**బైపాస్ సర్జరీని జయించి... బార్‌బెల్ ఎత్తిన వృద్ధ తేజం**

**వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన రిటైర్డ్ బ్యాంక్ అధికారి డి.వి. శంకరరావు**

**జాతీయ స్థాయిలో 4 స్వర్ణాలు సాధించి అరుదైన రికార్డు**

**అభినందించిన 'సిటీ స్టైల్ జిమ్' బృందం**



**ఎటపాక, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, బలమైన సంకల్పం ఉంటే గుండె జబ్బును సైతం జయించి ప్రపంచాన్ని జయించవచ్చని నిరూపిస్తున్నారు భద్రాచలానికి చెందిన రిటైర్డ్ బ్యాంక్ అధికారి డి.వి. శంకరరావు. 60 ఏళ్ల వయసులో బైపాస్ సర్జరీ చేయించుకుని, ఆ తర్వాత పవర్ లిఫ్టింగ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై భారత్ తరఫున సత్తా చాటేందుకు ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలకు సిద్ధమయ్యారు.

**ఆరోగ్య సవాలును అవకాశంగా మార్చుకొని**

2012లో డి.వి. శంకరరావు తీవ్ర గుండె సంబంధిత సమస్యతో కరోనరీ బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. సాధారణంగా ఇలాంటి శస్త్రచికిత్స తర్వాత చాలామంది శారీరక శ్రమకు, క్రీడలకు దూరంగా ఉంటూ విశ్రాంతికే పరిమితమవుతారు. కానీ ఆయన మాత్రం విశ్రమించలేదు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే శరీరాన్ని దృఢంగా ఉంచుకోవాలన్న లక్ష్యంతో భద్రాచలంలోని ప్రముఖ 'సిటీ స్టైల్ జిమ్'లో అడుగుపెట్టారు.

**కోచ్ శిక్షణలో పవర్ లిఫ్టింగ్ దిశగా**

సిటీ స్టైల్ జిమ్ ముఖ్య శిక్షకుడు (కోచ్) జి.వి. రామిరెడ్డి పర్యవేక్షణలో శాస్త్రీయ పద్ధతిలో కఠిన సాధన ప్రారంభించారు. అనతికాలంలోనే పవర్ లిఫ్టింగ్‌పై పట్టు సాధించిన ఆయన, యువతకు సైతం ఆదర్శంగా నిలిచేలా బరువులు ఎత్తడం ప్రారంభించారు.

**కోజికోడ్ నేషనల్స్‌లో 4 బంగారు పతకాల రికార్డు**

ఇటీవల కేరళలోని కోజికోడ్ వేదికగా జరిగిన నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ తరఫున పాల్గొన్న డి.వి. శంకరరావు అద్భుత ప్రతిభ కనబరిచారు. స్క్వాట్ విభాగంలో స్వర్ణం బెంచ్ ప్రెస్ విభాగంలో స్వర్ణం డెడ్‌లిఫ్ట్ విభాగంలో స్వర్ణం ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో మరో స్వర్ణం మొత్తంగా 4 బంగారు పతకాలు కొల్లగొట్టి క్రీడా ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. బైపాస్ సర్జరీ చేయించుకున్న ఓ సీనియర్ సిటిజన్ జాతీయ స్థాయిలో ఈ ఘనత సాధించడం వైద్య, క్రీడా రంగాల్లో ఒక అరుదైన రికార్డుగా నిలిచింది.






**ప్రపంచ పోటీలకు ఎంపిక -- సర్వత్రా హర్షం**

జాతీయ స్థాయి విజయాల ఆధారంగా ఆయన ప్రపంచ పవర్ లిఫ్టింగ్ పోటీలకు అధికారికంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా భద్రాచలంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో సిటీ స్టైల్ జిమ్ ప్రతినిధులు, క్రీడాభిమానులు ఆయనను ఘనంగా సత్కరించారు. డి.వి. శంకరరావు నేటి యువతకు, వృద్ధాప్యంలో నిరాశ చెందే ప్రతి ఒక్కరికీ గొప్ప స్ఫూర్తిప్రదాత అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి. రామిరెడ్డి, మైదిరెడ్డి రామిరెడ్డి, కురినాల వెంకటేశ్వర్లు, పాల్ బర్లి, ఐ. వెంకటేశ్వరరావు, గాదె నిశాంత్, జోసఫ్ తదితరులు పాల్గొని డి.వి. శంకరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ వేదికపై కూడా ఆయన విజయఢంకా మోగించాలని ఆకాంక్షించారు.

# ఎస్ఐర్ పేరుతో కోట్లాది ఓట్ల తొలగింపు..

**కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి.**

**నంద్యాల:అక్టోబర్=10ప్రజాజ్యోతి** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల మంది ఓటర్లను తొలగించారని అందుకు బాధ్యుడైన కేంద్ర ఎన్నికల అధికారి జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ సిపిఐ కాంగ్రెస్. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సంజీవ నగర్ సెంటర్ నందు పొట్టి శ్రీరాములు విగ్రహం ఎదుట నిరసన తెలుపుతూ జ్ఞానేశ్వర్ చిత్రపటాలను దగ్ధం చేస్తుండగా పోలీస్ యంత్రాంగం అడ్డుకోవడం జరిగిందని అయినా పట్టు విడవకుండా జ్ఞానేష్ కుమార్ బ్యానర్ దగ్ధం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్.సిపిఐ పట్టణ కార్యదర్శి కే.ప్రసాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు. చింతలయ్య. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు. భూమిని శ్రీనివాసులు.లక్ష్మీదేవి ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి. శ్రీనివాసులు. ఏ ధనుంజయుడు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్. పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,**

దేశంలో అధికారం కోసం బిజెపి ప్రభుత్వం తన ప్రజా సంఘాల మాదిరిగా ఎన్నికల మోర్చాగా ఎన్ని గల కమిషన్ను నియమించుకొని అన్ని రాష్ట్రాలలో అధికారం కోసం లక్షలాది ఓట్లను తొలగించడంతోపాటు దేశంలో 13 కోట్ల ఓట్లను తొలగించి రక్తపాతం లేకుండా మారణకాండ సృష్టిస్తున్న ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ ను నియమించుకొని పాలిస్తున్న పాలకులకు జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయమని ఢిల్లీలో చేస్తున్న ఇండియా కూటమికి. సి జె పి యువనాయకత్వానికి అడ్డుకట్ట వేసే విధంగా పోలీస్ యంత్రాంగాన్ని దించడం 57 మెట్రో స్టేషన్లను రద్దు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడమేనని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ లో సుమారు 50 వేల మంది ఓటర్ల పేర్లను ఏకపక్షంగా తొలగించారని ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కును తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఎస్ఐఆర్ పేరుతో భారీ సంఖ్యలో ఓట్లను తొలగించి, అర్హులైన పౌరులకు ఓటు హక్కు కల్పించకుండా ఎన్నికలు నిర్వహించి విజయం సాధించామని చెప్పుకోవడం ప్రజలను వంచించడమేనని . ఓటు హక్కుపై ఏకపక్ష నిర్ణయాలు







తీసుకోవడం భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని ఈ పరిస్థితులకు బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జ్ఞానేశ్ కుమార్ ఫోటోలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు

# రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యం.. అరవీడులో కొత్త సబ్‌స్టేషన్‌కు శ్రీకారం

**గాలివీడు మండలంలోని** అరవీడు గ్రామం గాండ్లపల్లి సమీపంలో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శనివారం సాయంత్రం టీడీపీ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను నాలుగు నెలల్లోపు పూర్తి చేసి రైతులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు రైతులకు, ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, టీడీపీ మండల అధ్యక్షుడు పురం హేమకుమార్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు మందపాటి రవీంద్రబాబు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## ఎస్ ఐ ఆర్ ఓటరు జాబితాపై సమీక్ష నిర్వహించిన ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ ప్రశాంతి..ఐఏఎస్



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** ఎస్ ఐ ఆర్ 2026లో భాగంగా నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం (136) పరిధిలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ ప్రశాంతి ఐఏఎస్ శనివారం ఉదయం 11:30 గంటలకు సమీక్ష నిర్వహించారు. నందికొట్కూరు మండలంలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో ఈ ఆర్వో,ఆత్మకూరు ఆర్డిఓ సి. వెంకట శివ, ఏ ఈ ఆర్ వో బి. శ్రీనివాసులు (నందికొట్కూరు), చంద్రశేఖర్ నాయక్ (జూపాడు బంగ్లా), శివరాముడు (పగిద్యాల), శ్రీనివాసులు (మిడుతూరు), సుభద్ర (పాములపాడు), ఉమారాణి (కొత్తపల్లి), ఎన్నికల సిబ్బంది, సూపర్‌వైజర్లు, బిఎల్వోలు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ 2026లో భాగంగా అందిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలన, ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష ద్వారా ఎస్ ఐ ఆర్ 2026 ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితా సవరణకు సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు అందించారు.

## దేవీ నవరాత్రి, దసరా మహోత్సవాల సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారికి ఆహ్వానం



**,బనగానపల్లె:అక్టోబర్=10 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గం స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారికి దసరా మహోత్సవ ఆహ్వాన పత్రికను అందచేసిన కోవెలకుంట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులుఅనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి శాలువాకప్పి మెమెంటోను అందజేసిన ఆర్యవైశ్య సంఘం ఈకార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు పెండేకంటి నాగరాజు,పట్టణ అధ్యక్షుడు పెండేకంటి సుబ్రమణ్యం, బొగ్గరపు శ్రీనివాసమూర్తి, భూమా నాగరాజు, పెండేకంటి మణి, లక్ష్మీనారాయణ,సాయి ధీరజ్, సముద్రాల సందీప్,దినేష్ పాల్గోన్నారు

## ఫోటోగ్రఫీలో సత్తా చాటిన చొప్పెల్ల యువకులు,సుంకర--మెర్లకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు.




**ఆలమూరు, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):**వెడ్డింగ్ ఫోటోగ్రఫీ రంగంలో తమ ప్రతిభను చాటుతూ చొప్పెల్ల గ్రామానికి చెందిన యువ ఫోటోగ్రాఫర్లు సుంకర కాళీ నాగమల్లేశ్వర స్వామి, మెర్ల వెంకట రమణ అరుదైన ఘనత సాధించారు. హైదరాబాద్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఫోటో పరివార్--మీడియా పాయింట్ ఫోటో ట్రేడ్ షోలో వెడ్డింగ్ ఫోటోగ్రఫీ విభాగంలో ఇద్దరూ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులను అందుకున్నారు.

**17 ఏళ్ల స్నేహం.. ఒకే వేదికపై అవార్డులు!**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన ఈ ఇద్దరు యువకులు చిన్ననాటి నుంచి స్నేహితులు. గత 17 ఏళ్లుగా కొనసాగుతున్న వీరి స్నేహం, కలిసి సాగించిన ప్రయాణం, ఫోటోగ్రఫీ రంగంలో చూపిన ఆసక్తి, అంకితభావం నేడు వారిని విజయపథంలో నిలిపాయి. వెడ్డింగ్ ఫోటోగ్రఫీ రంగంలో నిరంతరం శ్రమిస్తూ, తమదైన ప్రతిభతో గుర్తింపు తెచ్చుకున్న సుంకర--మెర్ల వీరిద్దరూ ఒకే వేదికపై ఒకేసారి అవార్డులు అందుకోవడం విశేషం.

**గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి గుర్తింపు**

గ్రామస్థాయి నుంచి తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన సుంకర కాళీ నాగమల్లేశ్వర స్వామి, మెర్ల వెంకట రమణ నేడు తమ ప్రతిభతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం చొప్పెల్ల గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఫోటోగ్రఫీ రంగంలో వారు చేస్తున్న కృషికి, పడుతున్న శ్రమకు ఈ అవార్డులు తగిన గుర్తింపుగా నిలిచాయి. ఈ ఘనత సాధించిన చొప్పెల్ల గ్రామ ముద్దుబిడ్డలు, ఫోటోగ్రాఫర్ మిత్రులు సుంకర కాళీ నాగమల్లేశ్వర స్వామి, మెర్ల వెంకట రమణలను గ్రామ ప్రజలు, స్నేహితులు అభినందిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# జన హృదయ నేతకు అధిష్టానం పెద్దపీట: కాకినాడ పార్లమెంట్ పిఠాపురం నియోజకవర్గ దళ్ సభ్యునిగా ఓదూరి కిశోర్ నియామకం

## పిఠాపురం నుంచి పార్లమెంట్ స్థాయికి ప్రమోషన్.. పార్టీ శ్రేణుల్లో వెల్లువెత్తిన హర్షాతిరేకాలు







**పిఠాపురం**

**(ప్రజా జ్యోతి)**పిఠాపురం నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా, నిరంతరం క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న ప్రముఖ ప్రజా నాయకుడు, జనరంజక సేవాతత్పరుడు ఓదూరి కిశోర్ కి పార్టీ అధిష్టానం అత్యంత కీలకమైన, ప్రతిష్టాత్మకమైన బాధ్యతను అప్పగించింది. ప్రజాసేవలో ఆయన చూపిస్తున్న అచంచలమైన నిబద్ధత, అద్భుతమైన కార్యదీక్షను గుర్తించిన పార్టీ సుప్రీమో, ఆయనను కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ దళ్ సభ్యునిగా నియమిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని గుర్తించి అధిష్టానం ఈ పెద్ద పీట వేసింది. ఈ నియామక వార్త తెలియగానే కాకినాడ పార్లమెంట్ పరిధిలోని పార్టీ శ్రేణులు, అభిమానులు మరియు నియోజకవర్గ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గమంతటా పండుగ వాతావరణం నెలకొంది.

**రీజినల్ లీడర్ నుంచి పార్లమెంట్ స్థాయికి ప్రమోషన్**

ఇంతకుముందు పిఠాపురం నియోజకవర్గంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఫైవ్‌మెన్ కమిటీని అధిష్టానం రద్దు చేసిన విషయం విదితమే. అయితే, కిశోర్ సేవలను, ఆయనకున్న సమర్థతను మరింత విస్తృతంగా ఉపయోగించుకోవాలనే సంకల్పంతోనే పార్టీ ఈ నిర్ణయం తీసుకునుండి ప్రాంతీయ స్థాయి నుంచి ఏకంగా పార్లమెంట్ స్థాయికి ప్రమోషన్ కల్పిస్తూ అధిష్టానం తీసుకున్న ఈ నిర్ణయం ఆయన రాజకీయ ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన పడిన తపన, పార్టీ బలోపేతానికి అందించిన సేవలే నేడు ఆయనను ఈ ఉన్నత స్థానంలో నిలబెట్టాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నిరంతర శ్రామికుడు ప్రజా హృదయ నేత ఓదూరి కిశోర్ కేవలం పదవుల కోసం కాకుండా, ప్రజా సంక్షేమమే పరమావధిగా భావించే అరుదైన నాయకుడు గతంలో పిఠాపురం ఫైవ్‌మెన్ కమిటీ సభ్యునిగా ఆయన అందించిన సేవలు నియోజకవర్గ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. నియోజకవర్గంలోని మారుమూల పల్లెలు మొదలుకొని, పట్టణాల్లోని ప్రతి గల్లీ వరకు నిరంతరం పర్యటిస్తూ, జనం కష్టాలను తన కష్టాలుగా భావించి పరిష్కరించారు. రహదారుల దుస్థితి, డ్రైనేజీ సమస్యల నిర్మూలన, తాగునీటి ఎద్దడి నివారణ, విద్యుత్ మరియు పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల కల్పనలో ఆయన చూపిన చొరవ అద్వితీయం.

**విద్యా, వైద్య రంగాల బలోపేతానికి ప్రత్యేక కృషి:**

గ్రామీణ ప్రాంతాల్లో విద్యా, వైద్య రంగాల బలోపేతానికి ఆయన చేసిన కృషి వర్ణనాతీతం. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల రూపురేఖలను మార్చడంలో, అక్కడ మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో కిశోర్ ప్రత్యేక శ్రద్ధ వహించారు. తరచుగా ఆయా కేంద్రాలను సందర్శిస్తూ, సదుపాయాలను స్వయంగా పరిశీలించేవారు. అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, ఎన్నో ఏళ్లుగా నలుగుతున్న సమస్యలను సైతం వేగంగా పరిష్కరించి ప్రజల గుండెల్లో 'ప్రజా బంధువు'గా సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు. స్థానిక ఆలయాల్లో జరిగే అన్నదాన కార్యక్రమాల్లోనూ పాల్గొంటూ ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో తనదైన ముద్ర వేశారు. కరోనా మహమ్మారి విజృంభించిన కాలం కావచ్చు, తుపాన్లు, భారీ వర్షాలు, వరదల వంటి విపత్కర పరిస్థితులు కావచ్చు.. ప్రజలకు కష్టం వస్తే అందరికంటే ముందుగా వాలిపోయే ఆపద్బాంధవుడు ఓదూరి కిశోర్. సొంత ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రాణాలకు తెగించి వరద బాధితులకు అండగా నిలవడంలో ఆయన చూపిన మానవత్వం ప్రతి ఒక్కరినీ కదిలించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి, బాధితులకు నిత్యావసరాలు, వైద్య సహాయం అందిస్తూ ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఆయనలోని నిఖార్సైన నాయకుడిని సమాజానికి పరిచయం చేశాయి. అలాగే వర్షాల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించి, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూశారు.

**మరింత పెరిగిన బాధ్యత.. పార్టీ శ్రేణుల్లో**



**నూతనోత్తేజం:**

పిఠాపురం నియోజకవర్గ స్థాయి నుంచి నేడు కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయికి కిశోర్ సేవలను విస్తరించడం ఆయన నాయకత్వ పటిమకు, కార్యదక్షతకు దక్కిన అరుదైన గౌరవం. ఫైవ్‌మెన్ కమిటీ బాధ్యతల కంటే ఎంతో పెద్దదైన ఈ నూతన బాధ్యతతో కాకినాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ మరింత పటిష్టం కావడం ఖాయంగా కనిపిస్తోంది. యువతతో మరియు పార్టీ కార్యకర్తలతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ, వారిని సమాయత్తం చేయడంలో ఆయన దిట్ట. కిశోర్ రాకతో క్యాడర్‌లో కొత్త జోష్, నూతనోత్తేజం కనిపిస్తోంది. ఈ అద్భుత నియామకంపై ఓదూరి కిశోర్ కి పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ ప్రముఖులు, అభిమానులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున సోషల్ మీడియా వేదికగా, అలాగే వ్యక్తిగతంగా కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, తన వినూత్న శైలితో, సేవాతత్పరతతో కిశోర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కాకినాడ పార్లమెంట్ పరిధిని ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నారు. ప్రజా సేవలోనే పరమార్థం చూసుకునే ఓదూరి కిశోర్ కి ఈ పదవి కేవలం ఆరంభం మాత్రమేనని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించి ప్రజలకు మరింత సేవ చేయాలని నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.

# ఎంతోప్రాధాన్యత ప్రాముఖ్యత సంతరించుకున్న ఏజెన్సీ" సంత"!..

**వారం,వారం,సంతలో సరసమైన ధరలకే నిత్యావసరాలు!..**

**వరరామచంద్రాపురం,అక్టోబర్10(ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రాపురం,మండలకేంద్రంలో,ప్రతీసోమవారం"సంత"ఏజెన్సీవాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఏజన్సీలోఉద్యోగస్తులకు వారం,వారం,జరిగే సోమవారం సంతలో వారానికి సరిపోయే నిత్యవరాలుఒకేసారి తీసుకుం టారు. ఏజెన్సీగ్రామాల్లోని,ప్రజలు భారీగా తరలివచ్చి వారానిక సరిపోయేనిత్యావసరాలు, తీసుకుంటారు. ఉపాధ్యా యులు, వి.ఆర్వోలు,పంచాయతీ సెక్రెటరీలు,హెల్త్ డిపార్ట్మెంట్, పారెస్టు, ఇలాఅన్నీశాఖల ఉద్యోగులు, వారం, వారం, సంతలో కొనుగోలుచేస్తారు.ఈసంతలో ఏజెన్సీప్రాం తంలోంచి, కూరగాయలు, తోటకూర, కొత్తిమీర, చుక్కకూర, పాలకూర, దుంపలు,వెదురు వస్తువులు, ఎండిచాపలు, బట్టలు, ఫ్యాన్సీ వస్తువులు,ఇలాఅన్నీ తక్కువధరలకులభిస్తాయి. రాజమహేంద్రవరం, ఏలూరు,అమలాపురం,నుండి తెచ్చిన పండ్లు చాలా తక్కువ ధరలకు విక్రయిస్తారు. పూలమొక్కలు, రకరకాల మొక్కలు ఎన్నోరకాల పువ్వులు, రకరకాల చిరుధాన్యా లుఅభిస్తాయి.రకరకాలవంటకాలు, పిండివంటలు,మండల పరిధిలో సుమారు,50 గ్రామాలప్రజలు ఈసంతలో నిత్యావసర సరు కులు కొనుగోలు చేస్తారు.ఏది ఏమైనా ఏజెన్సీ లోనివరరా మచంద్రా పురం, సంతకొ త్తవారికి కొత్తఅనుభూతిని ఇస్తుంది. ఈప్రాంతం వారికి నిత్యావసర సరుకులు సరసమై నధరలో ఇస్తుంది.ఏజెన్సీ ప్రజ లకు ఈ చిన్న,చిన్న, దుకాణాలే షాపింగ్ మాల్స్ తోసమానం కొత్త అనుభూతిని ఇస్తుంది. వారానికోసారి బంధువులు కూడా ఈసంతలోనే కలుసు కుంటారు. ఎంతో ఆప్యాయం గాపలకరిం చుకుంటారు





1980లో ఈసంతలకు ఎంతో ప్రాధాన్యత,ప్రాముఖ్యం ఉండేది. కాలం మారుతుంది ప్రజల్లో మార్పువచ్చింది.కానీ ఏజెన్సీ ప్రాంతంలోని, వారం, వారం, సంతల్లోఏ మాత్రంప్రా ధాన్యత, తగ్గలేదు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని సిపిఎం నాయకులు రాస్తారోకో




**గుంతకల్లు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** భారత ప్రధాన ఎన్నికల కమిష నర్ (సీఈసీ) జ్ఞానేష్‌కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మిల్క్ వేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి మారుతీ ప్రసాద్, పట్టణ కార్యవర్గ సభ్యులు సాకే నాగరాజు, కసాపురం సురేంద్ర, రమేష్ మాట్లాడుతూ భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ దేశంలో 13 కోట్ల 30 లక్షల ఓటర్లను తొలగించడం జరిగింది. వీరి ఓట్లు పునరుద్ధరించా లంటూ వెంటనే జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత 14 రోజులుగా దశలవారీగా నిరసనలు ధర్నాలు ర్యాలీ లు చేయడం జరిగింది. శనివారం రోజు ఢిల్లీలో సిపిఎం పార్టీ, కాక్రోచ్ పార్టీ యువజన విద్యార్థి సంఘా ల ఆధ్వర్యంలో శాంతియు తంగా నిరసన కార్యక్రమం చేపడుతుండగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 40 వేల మంది పోలీసులను మోహరించి ఢిల్లీలో 57 మెట్రో స్టేషన్లను నిలిపివేసి 50 రైళ్లను రద్దు చేయడం జరిగింది. ఎన్నికల అధికారి ఏ తప్పు చేయకుంటే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎందుకు అన్ని వేల మంది పోలీసులు బలగాలను ఢిల్లీలో పెట్టారు ఎందుకు అన్ని రైళ్లను అన్ని రైల్వే స్టేషన్లను నిలిపివేశారు అన్నది ప్రజలకు స్పష్టంగా అర్థం అవుతుంది. అలాగే అక్రమంగా అరెస్టు చేసిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ ని కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకులు అభిజిత్ ని ఎస్ఎఫ్ఐ విద్యార్థి డివైఎఫ్ఐ యువజ న సంఘం నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ కమిటీ నాయకు లు చౌక్కా సునీల్, పార్టీ పట్టణ నాయకులు చంద్రశేఖర్, షబ్బీర్, ఉలిగప్ప, తిమ్మప్ప, ఆటో శివ, వెంకీ, ఖాదర్, ఈరన్న, కర్ణ, రవి, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు సుగుణ, రాణి, పూర్ణిమ, శారద, అనిత, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 100 మంది గర్భిణీ. స్త్రీలకు పోషకాహారం అందించిన బీసీ ఇందిరారెడ్డి





**బనగానపల్లె:అక్టోబర్=10 ప్రజాజ్యోతి** బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి గారి ఆదేశాల మేరకు 100 మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టికాహారం అందజేశారు. ప్రతి నెల 9వ తేదీన సొంత నిధులతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా తల్లుల ఆరోగ్యం, బిడ్డ ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం అందించడం లక్ష్యమని ఆమె తెలిపారు. రక్తహీనత, పోషకాహార లోపం వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి గర్భధారణ సమయంలో సరైన ఆహారం తీసుకోవాలంటూ గర్భిణీలకు సూచనలు ఇచ్చారు.

# గొర్రిమానుపల్లె లో ప్రతి ఇంటికి ఉచిత మినరల్ వాటర్ ఉచిత అంబులెన్స్ వాహనం ఎర్పాటు



**నంద్యాల:కొలిమిగుండ్ల:అక్టోబర్=10 ప్రజాజ్యోతి** కొలిమిగుండ్ల మండలం గొర్రిమానుపల్లె గ్రామంలో బిజెపి మండల కోఆర్డినేటర్ అమర్నాథ్ గారి ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్స్ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఇంటింటికి ఉచిత మినరల్ వాటర్ వాహనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు అభి రుచి మధు పాల్గొని సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవుకు మండలాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించాలి: జనసేన నాయకులు జనార్ధన్ యాదవ్



**నంద్యాల అవుకు:అక్టోబర్=10 ప్రజాజ్యోతి** అవుకు మండలంలో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిపై ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నాయకుడు జనార్ధన్ యాదవ్ కోరారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందున, మండలంలోని నీటి లభ్యత, వ్యవసాయ పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపించాలని అన్నారు. అవుకు చెరువు నీటిని ఇతర పరిశ్రమలకు తరలిస్తున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. స్థానిక ప్రజల తాగునీరు, రైతుల సాగునీటి అవసరాలు తీరిన తర్వాతే పరిశ్రమలకు నీటి కేటాయింపులపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అవుకు గ్రామ ప్రజలు, రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు లిఅవుకు రాజు తిమ్మరాజు తవ్వించిన చారిత్రక అవుకు చెరువులోని నీటిని, ఇప్పుడు ప్రజలు, రైతుల అవసరాలకు కాకుండా పరిశ్రమలకు తరలిస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు రాబోయే కాలంలో ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నందున, ఈ నీటిని కేవలం స్థానిక ప్రజల తాగునీటి, రైతుల సాగునీటి అవసరాల కోసమే ఉపయోగించాలి. వర్షాభావ పరిస్థితుల ఆధారంగా నిబంధనల ప్రకారం అవుకు మండలాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించి, అర్హులైన రైతులకు తగిన ప్రభుత్వ సహాయం అందేలా చూడాలని కోరారు. ఈ సమస్యపై అవుకు మండల రైతులతో మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. అవుకు చెరువు నీటి వినియోగంపై దృష్టి సారించి, స్థానిక రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని జనసేన పార్టీ నాయకులు జనార్ధన్ యాదవ్ కోరారు.

# గుత్తి మాజీ.మార్కెట్ యాడ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి పామిడిలోజన్మదిన వేడుకలు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా పామిడిలో ఘనంగా మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్. ప్రభాకర్ చౌదరి 63వ పుట్టినరోజు జన్మదిన వేడుకలు జరుపుకున్న టిడిపి అభిమానులు అంగరంగ వైభవంగా జరుపుకున్న పుట్టినరోజు వేడుకలు శనివారం బంధుమిత్రులతో టిడిపి నాయకులతో అభిమానులతో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి కి పూలమాలలు వేసి ఘనంగా సత్కరిం చారు. అలాగే. కేక్ కట్ చేసి మిఠాయిలు. పంచుకొని జన్మదిన వేడుకలను ఆనందోత్సవాలతో మధ్య పంచు కున్నారు. కూటమి నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అలాగే ఆయన ఆయురారో గ్యాలతో నిండు నూరేళ్లు బాగుండాలని బంధుమిత్రులు అలాగే కూటమి నాయకులు భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు నాయకులు పాల్గొనడం జరిగినది.

# కళ్లకు గంతలు కట్టుకొని గ్రామ రెవెన్యూ సహాయకుల నిరసన



**ప్రజా జ్యోతి నంది కొట్కూరు** నంద్యాల జిల్లా నంది కొట్కూరు మండలం లో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన సహాయ నిరాకరణ సమ్మె శనివారం 25వ రోజుకు చేరు కుంది. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ సహాయకులు కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో జె. మహేశ్వర, శ్రీనివాసులు, కె. మహేష్, పుల్లయ్య, శివన్న, రంగస్వామి, లక్ష్మమ్మ, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు. తమ నిరసన ద్వారా ప్రభుత్వం తమ సమస్యలపై స్పందించి, న్యాయం చేయాలని వారు కోరారు.

## నేటి నుంచి శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి దసరా మహోత్సవం



**ప్రజా జ్యోతి , చెన్నూరు ,అక్టోబర్ 10**

చెన్నూరు గ్రామంలోని బ్రాహ్మణ విధులు వెలసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం ముందు దసరా ఉత్సవాలు11 తేదీన ఆదివారం నుండి 21 తేదీ వరకు దసరా సరన్న రాత్రి మహోత్సవము అత్యంత వైభవంగా జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ ఆలయ కమిటీ చైర్మన్ దర్శి వెంకటేశ్వర్ల , సెక్రటరీ నూకల నూకల గోపాలకృష్ణయ్య తెలిపారు ఆదివారం నుండి11 తేదీన కన్యకా పరమేశ్వరి దేవాలయం ముందు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణ, 12 తేదీ సోమవారం ఈ భవాని దేవి అలంకరణ, 13వ తేదీ మంగళవారం శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ, బుధవారం 14వ తేదీన గజలక్ష్మి దేవి అలంకరణ, 15 తేదీన గురువారం శ్రీ పార్వతి దేవి అలంకరణ, 16వ తేదీ శుక్రవారం సరస్వతి దేవి అలంకరణ, 17వ తేదీ శనివారం మీనాక్షి దేవి అలంకరణ, 18వ తేదీ ఆదివారం మహిషాసుమర్దిని దీవి అలంకరణ, 19వ తేదీ సోమవారం శ్రీ గాయత్రీ దేవి అలంకరణ, 20వ తేదీ మంగళవారం విజయలక్ష్మి దేవి అలంకరణ గ్రామోత్సవము, 21వ తేదీ ఉదయం 11 గంటలకు వసంతోత్సవము శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అలంకరణ ఉంటుందని కార్యక్రమం ముందు భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు ప్రార్థన కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం , చలువ పందిర్లు. ,,, లైటింగ్ ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## రంపచోడవరం స్థానిక సంస్థల సమన్వయ కమిటీ సభ్యుడిగా కొమ్ము వెంకటేష్

**డిప్యూటీసీఎంకుకృతజ్ఞతలుతెలిపిన వెంకటేష్**

**వంద శాతం స్ట్రైక్ రేట్‌తో గెలుపే లక్ష్యం: వెంకటేష్ స్పష్టం**



**ఎటపాక, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడిగా ఎటపాక మండలానికి చెందిన కొమ్ము వెంకటేష్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియమించారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కొమ్ము వెంకటేష్ హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎటపాక మండలంలో జనసేన పార్టీ పోటీ చేసే ప్రతి స్థానంలోనూ 100 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధిలోని జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, పార్టీ కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన జెండా ఎగరేయడమే ఏకైక ధ్యేయంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ నియామకం పట్ల స్థానిక జనసేన శ్రేణులు హర్షం వ్యక్తం.

## అమావాస్య సందర్భంగా గోమాతలకు ప్రత్యేక పూజలు

**గోమాత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: గుజ్జుల గౌరీశ్వర నాయుడు**



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** నందికొట్కూరు పట్టణంలోని మిడు తూరు రోడ్డులో ఉన్న శ్రీకృష్ణ గోశాలలో అమావాస్య సందర్భంగా శనివారం గోమా తలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోమాత సంకల్ప దీక్షాపరులు సఫారే గోవిందరాజులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు గుజ్జుల గౌరీశ్వర నాయుడు దంప తులు, గోశాల నిర్వాహకులు అలువాల కిషోర్ కుమార్ గుప్తా దంపతులు తదితరులు పాల్గొని గోమాతలకు పచ్చగడ్డి అందించి గోసేవ చేశారు. ఈ సందర్భంగా గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ, గోమాత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, గోసేవతో ప్రకృతి, వ్యవసాయం, మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. గోవు పాలు పోషక విలువలు కలిగి ఉండటంతో పాటు, పేడ సేంద్రియ ఎరువుగా ఉపయోగపడి భూసారాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. గోమాతలను సంరక్షించి, వాటికి ఆహారం అందిస్తూ, అనారోగ్యానికి గురైనప శువుల కుచికిత్స అందించాలని పిలుపునిచ్చారు.

## ఆడబిడ్డకు 50,000 ఫిక్స్ డిపాజిట్



**ప్రజా జ్యోతి చెన్నూరు అక్టోబర్ 10** శ్రీ రామలింగ చౌడేశ్వరి దసరా ఉత్సవాలు సందర్భంగా గుబ్బిళ్ళ చాణిక్య ఆడబిడ్డకు 50,000 బహుమతిగా ప్రకటించారు 9.8. 2025 నుండి8.8. 2026 తేదీల మధ్య పుట్టిన ఆడపిల్లకు మాత్రం ఈ ఈ కార్యక్రమం వర్తిస్తుందని, అర్హులైన ఆడపిల్లల పుట్టిన తేదీ మరియు సమయాన్ని వారి తల్లిదండ్రుల పేర్లతో దేవస్థానం నందు నమోదు చేసుకోవాలని ప్రకటించారు. ఈ ఆడపిల్లకు 20 10 2026 విజయదశమి సందర్భంగా లక్కీ దార నిర్వహించబడును డ్రాలో గెలుపొందిన ఆడబిడ్డకు మొత్తం నగదు ను శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానం ద్వారా బ్యాంకులో పిక్స్ డిపాజిట్ చేయబడును. అర్హులైన వారు సమర్పించిన వివరాలు. పాప యొక్క డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, మొబైల్ నెంబరు, చిరునామా, వాట్సాప్ ద్వారా అప్లికేషన్లు స్వీకరించబడని తెలిపారు ఈ సందర్భంగా వీళ్ళ చాణిక్య మాట్లాడుతూ 2024 ఆగస్టు 9వ తేదీన ఆర్ జి మెడికల్ కాలేజీలో అండ్ హాస్పిటల్లో కోల్కత్తలో జరిగిన సంఘటన నాకు ఎంతో బాధ కలిగించిందని ఈ సంఘటన తర్వాత ప్రతి దసరాకు ఒక ఆడబిడ్డకు భవిష్యత్తుకు 50,000 సహాయం చేయాలని నేను సంకల్పించాలని అన్నారు, 19.10.26 లోపల దేవస్థానంలో సమర్పించాలని ఆయన కోరారు ',,,,,

# ఎల్నీనో ఎఫెక్ట్!..పచ్చని పంటలకు ఎల్‌నినో దెబ్బ!..

### వాతావరణ మార్పులతో రైతుల్లో ఆందోళన!..

### పంటల దిగుబడిపై ప్రభావం పడే అవకాశం!..







**వరరామచంద్రాపురం,అక్టోబర్10(ప్రజాజ్యోతిప్రతినిధి)** వరరామచంద్రాపురం, మండలంలో ప్రకృతికి కొదవ లేదు,దట్టమైనఅడవి సంపద,వాగులువంకలు,చుట్టూ జీవన ధులు,గోదావరి, శబరి,అన్నీఉన్నా రైతులకుఆశించిన ఫలితాలు మాత్రం శాన్యం.కనీసం ఎత్తిపోతలపథకానికి నోచుకోని పరిస్థితి?ఏజెన్సీ రైతులకు తీరని అన్యాయం పోలవరం ప్రాజెక్టు ముంపుప్రాంతాల్లో పరిస్థితులు చూస్తుం టేభిన్నంగా ఉన్నాయి.ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు రైతన్నకు సవాలుగా మారుతున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంతగ్గడం, ఉష్ణోగ్రతలు పెరగడం వంటిపరిస్థితులు ఏర్పడితేపచ్చని పంటలకు ముప్పువాటిల్లే అవకాశం ఉందని,వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వర్షాధారంగా సాగుచేసే రైతులు ఆందోళనచెం దాల్సినపరిస్థితులు ఎదురుకావచ్చునని జాగ్రత్తలు తీసుకో వాలని అయితే అతివృష్టి,లేకుంటే అనావృష్టి, తప్పదని అందుకు పక్కా ప్రణాళికతో ఉండాలాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతు న్నారు.

**ఎల్నీనో అనేది!..**

ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలోని సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతల్లో ఏర్పడే మార్పులకు సంబంధించిన వాతావరణ దృగ్విషయం.దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం,ఉష్ణోగ్రతల సరళిపై పడవచ్చు.భారతదేశంలో రుతుపవనాల వర్షాలపై కూడా ప్రభావంచూపే అవకాశం ఉన్నప్పటికీ,ఎల్‌నినో సమయంలోనూ వర్షాభావం ఏర్పడుతుందని చెప్పలేం,వర్షాలు సకాలంలో కురవకపోతేవరి, పత్తి,మిరప,పెసర,కంది,మినుము,పల్లి,సెనగ,దుంపలు,కూరగాయల పంటలు,తదితర పంటలసాగు దెబ్బతినే ప్రమాదం ఉంది.నేలలో తేమతగ్గడం,సాగునీటి కొరత,అధిక ఉష్ణోగ్రతల కారణంగా మొక్కలఎదుగుదల మందగించడం,పూత--కాత దశల్లో సమస్యలు తలెత్తడంవంటి ఇబ్బందులు రైతులను ఆర్థికంగా ప్రభావితం చేయవచ్చు.ఇప్పటికేపెట్టుబడులు పెట్టినరైతులకు దిగుబడిపై అనిశ్చితి మరింతభారంగా మారుతుందని ఎప్పటికప్పుడు అగ్రికల్చర్ అధికారులు రైతులకు తగిన సూచనలు చేయాలని అందుకు సంబంధించిన వివరాలు రైతులకు తెలియజేయాలని సూశిస్తున్నారు.

**ఈవాతావరణ పరిస్థితుల్లో!..**

ఈపరిస్థితుల్లో రైతులు వాతావరణశాఖ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ,అందుబాటులో ఉన్న నీటినిపొదుపుగా వినియోగించుకోవాలి.పంట దశనుబట్టి వ్యవసాయశాఖ అధికారులసలహాలతో సాగునీటి నిర్వహణ చేపట్టాలి. వర్షాభావ పరిస్థితులు ఎదురైతే ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితోసాగుచేసే పద్ధతులపై ముందస్తుప్రణాళి కరూపొందించుకోవాలి. రైతుకు అండగా నిలవాల్సిన సమయం!..

వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు వ్యవసాయ శాఖ రైతులకు ముందస్తు సమాచారం అందించడం, అవసరమైన సాంకేతిక సలహాలు ఇవ్వడం, పంటలబీమా మరియు ప్రభుత్వ సహాయపథకాలపై అవగాహన కల్పించడం కీలకం. ప్రకృతిపై ఆధారపడి జీవించే రైతన్నకు సరైనసమయంలో సహకారం అందితే నష్టాలను కొంతవరకు తగ్గించుకోవచ్చు.

**భరోసా!..**

పచ్చని పొలాలుకళకళలాడాలంటే రైతన్నకుభరోసా కల్పించాలి. పంటలనుకాపాడటం అంటే రైతుకుటుంబాల భవిష్యత్తును కాపాడటమే,భారత వాతావరణ శాఖ 2026 నైరుతి రుతుపవనాల సమయంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ముందుగా అంచనా వేసింది.ఎల్‌నినో బలపడుతున్న నేపథ్యంలో రాబోయే నెలల్లో వర్షపాతంపై అప్రమత్తత అవసరం.

# గొల్లప్రోలు డైలీ మార్కెట్ తరలింపుపై దుమారం!







**రోడ్డెక్కిన చిరు వ్యాపారులు.. తమ జీవనోపాధిని కాపాడాలని డిమాండ్!**

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**

ఆరు దశాబ్దాలుగా వందలాది పేద కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన గొల్లప్రోలు డైలీ మార్కెట్ తరలింపు వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. తరతరాలుగా ఇదే మార్కెట్‌ను నమ్ముకుని కూరగాయలు, చేపలు, మాంసం, చికెన్, చాపలు, కిరాణా సరుకులు విక్రయించడంతో పాటు చిన్న హోటళ్లు, బార్బర్ దుకాణాలు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులకు మున్సిపల్ అధికారులు వారం రోజుల్లోగా స్థలాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేయడం వివాదానికి కేంద్రబిందువైంది. ప్రత్యామ్నాయంగా అనువైన స్థలాన్ని కేటాయించకుండా ఉన్నపళంగా మార్కెట్‌ను ఖాళీ చేయాలని ఆదేశించడంపై వ్యాపారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ జీవనోపాధిని దెబ్బతీసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం గొల్లప్రోలు ప్రధాన రహదారిపై మున్సిపాలిటీ, తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు.

**ఆకలి బతుకులపై ఆదేశాల పిడుగు!**

గొల్లప్రోలు రాయవరం రోడ్డులోని మార్కెట్ ప్రాంతం దశాబ్దాలుగా చిరు వ్యాపారులకు ఉపాధి కేంద్రంగా కొనసాగుతోంది. రోజుకు రూ.200 నుంచి రూ.300 వరకు సంపాదించుకుంటూ కుటుంబాలను పోషించుకునే ఎంతోమంది పేదలకు ఈ మార్కెట్ జీవనాధారంగా ఉంది. కొందరు మూడు తరాలుగా ఇదే ప్రాంతంలో వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. మార్కెట్‌పై ఆధారపడి సుమారు 500 కుటుంబాలు జీవిస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ స్థలంలో అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారంటూ అధికారులు నోటీసులు జారీ చేశారని, నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణం కోసం స్థలాన్ని ఖాళీ చేయాలని ఆదేశించారని వ్యాపారులు తెలిపారు. అయితే ఇన్నేళ్లుగా ఇదే ప్రాంతంలో వ్యాపారాలు చేసుకుంటున్న తమకు ముందస్తు ప్రత్యామ్నాయం చూపకుండా ఖాళీ చేయాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. మార్కెట్‌ను అభివృద్ధి చేయాల్సింది పోయి, ఉన్న స్థలం నుంచి తమను తరలించే ప్రయత్నాలు చేయడం వల్ల తమ కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నోటీసులతో ఆందోళనకు గురైన వ్యాపారులు శనివారం తమ దుకాణాలను పక్కనపెట్టి ఒక్కతాటిపైకి వచ్చారు. తమ జీవనోపాధిని కాపాడాలని, ప్రత్యామ్నాయ స్థలం చూపకుండా మార్కెట్‌ను ఖాళీ చేయించవద్దని నినాదాలు చేశారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల వద్దకు చేరుకుని తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. మార్కెట్ తరలిస్తే తమకు వచ్చే ఆదాయం తగ్గిపోవడమే కాకుండా, వినియోగదారులు దూరమై వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అరకొర ఆదాయంతో కుటుంబాలను నెట్టుకొస్తున్న తమకు మరోచోట దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం, కొత్తగా వ్యాపారాన్ని నిలబెట్టుకోవడం ఆర్థికంగా భారమవుతుందని పేర్కొన్నారు. మార్కెట్‌ను ఖాళీ చేయించే ముందు వ్యాపారులకు అనుకూలమైన స్థలాన్ని కేటాయించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు సూచిస్తున్న ప్రత్యామ్నాయ ప్రాంతాలు తమ వ్యాపారాలకు అనువుగా లేవని కొందరు వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్లు తొలగించిన ప్రాంతాలు, శ్మశానానికి సమీపంలోని స్థలాలను చూపించడం వల్ల తమకు ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. వ్యాపారాలు సజావుగా సాగేందుకు ప్రజల రాకపోకలు, రవాణా సౌకర్యాలు, వినియోగదారులకు అందుబాటు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు. గతంలో మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామని, వ్యాపారులకు అండగా ఉంటామని హామీలు ఇచ్చారని, ఇప్పుడు ఉన్న మార్కెట్‌ను తరలించేందుకు చర్యలు చేపట్టడం తమను నిరాశకు గురిచేస్తోందని వారు పేర్కొంటున్నారు. పిఠాపురం, కాకినాడ, పెద్దాపురం వంటి ప్రాంతాల్లో మార్కెట్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నప్పుడు గొల్లప్రోలు మార్కెట్ విషయంలోనూ వ్యాపారుల ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**పవన్ కళ్యాణ్ జోక్యంపై ఆశలు**

మార్కెట్ తరలింపు సమస్యపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకోవాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు. పేదలు, చిన్న వ్యాపారుల జీవనోపాధికి నష్టం కలగకుండా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఆరు దశాబ్దాలుగా తమ కుటుంబాలకు ఆధారంగా ఉన్న మార్కెట్‌ను యథావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, ఒకవేళ తరలింపు అనివార్యమైతే ముందుగా అందరికీ అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని కోరుతున్నారు. అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, అయితే తమ బతుకులను రోడ్డున పడేసే విధంగా నిర్ణయాలు తీసుకోవద్దని వ్యాపారులు స్పష్టం చేస్తున్నారు. నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణం అవసరాన్ని గుర్తిస్తూనే, చిరు వ్యాపారుల జీవనోపాధిని కాపాడేలా అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తమకు అనువైన ప్రత్యామ్నాయ స్థలం కేటాయించిన తర్వాతే మార్కెట్ ఖాళీ చేసే అంశాన్ని పరిశీలిస్తామని వ్యాపారులు స్పష్టం చేస్తున్నారు. బలవంతపు చర్యలకు దిగితే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు. మరోవైపు నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణం కోసం స్థలాన్ని ఖాళీ చేయించాలన్న అధికారుల నిర్ణయంతో ఈ వివాదం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఆరు దశాబ్దాల మార్కెట్‌తో ముడిపడిన చిరు వ్యాపారుల జీవనోపాధి ఒకవైపు, నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణం మరోవైపు ఉండటంతో సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్పడింది. వ్యాపారులకు అనువైన స్థలం కేటాయిస్తారా? మార్కెట్ తరలింపు నిర్ణయంపై అధికారులు పునరాలోచన చేస్తారా? చిరు వ్యాపారుల విజ్ఞప్తిపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందిస్తారా? అన్నది ఇప్పుడు గొల్లప్రోలులో చర్చనీయాంశంగా మారింది.

## గోకవరం ఆర్టీసీ ప్రయాణికులకు కీలక అలర్ట్!

**లిపవన్ కళ్యాణ్ పర్యటన ఎఫెక్ట్.. కాకివాడ గండికి ప్రత్యేక బస్సులు..**

**గోకవరం డిపో నుంచి సాధారణ సర్వీసులకు బ్రేక్!**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి)అక్టోబర్ 10:** ప్రయాణికులు ముందుగానే అప్రమత్తం కావాలని డిపో మేనేజర్ అజయ్ బాబు సూచన తూర్పుగోదావరి, పోలవరం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో గోకవరం ఆర్టీసీ డిపో నుంచి కాకివాడ గండికి ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ అజయ్ బాబు తెలిపారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా ప్రత్యేక బస్సులను కేటాయించడంతో సాధారణ బస్సు సర్వీసులపై ప్రభావం పడినట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. బస్సుల కోసం అనవసరంగా వేచి ఉండకుండా ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

## ఏడు కొండల వేంకటేశ్వరుని రూపంలో దర్శనమిచ్చిన ఆలమూరు శ్రీ జనార్దన స్వామివారు.



**ఆలమూరు అక్టోబర్ 10(ప్రజాజ్యోతి) :**నారద ప్రతిష్ఠిత నవ జనార్దన ఆలయాల్లో నాలుగవ క్షేత్రమైన ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్దన స్వామి వారు మహాలయ అమావాస్య, శని అమావాస్య సందర్భంగా దేవదేవుడైన ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారి అలంకరణలో దర్శనమిచ్చారు. వర్ణమయమైన పుష్ప మాలికలు, పట్టు పీతాంబరాల మధ్య శ్రీదేవి, భూదేవిలతో కూడి ఏడు కొండలను అధిష్టించి వేంకటాద్రిపై నిల్చిన రీతిలో దర్శనమిచ్చిన స్వామివారి దివ్యరూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారిని తిలకించి భక్త జనం పులకించారు. ఆపద్బాంధవా...అనాథ రక్షకా...నవ జనార్దన గోవిందా...గోవిందా అంటూ ఆలయ పరిసరాలు మారుమ్రోగిపోయాయి. ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు, ఖండవల్లి ప్రభాకరాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. క్యూలైన్లలో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు స్వామివారి సేవకులు నియంత్రిస్తూ స్వామి సేవలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు దగ్గరుండి పర్యవేక్షించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తుల కోసం ఆలయంలో ఊబలంకకు చెందిన ఏ1 కాంట్రాక్టర్ నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి సౌజన్యంతో అన్నప్రసాద వితరణ జరిపారు.

## దామగట్లలో సుంకులమ్మ ఆలయంలో వెండి ఆభరణాలు చోరీ..!

**దాదాపు కిలో వెండి వస్తువులు అపహరణ.. అనుమానితుల వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి**



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం దామగట్ల గ్రామంలో చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని వరజు వద్ద పాటిమీద ఉన్న సుంకులమ్మ అమ్మవారి ఆలయంలో భక్తులు సమర్పించిన వెండి పాదాలు, ఒక కిరీటాన్ని గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు సమాచారం. చోరీకి గురైన వెండి వస్తువుల బరువు దాదాపు ఒక కిలో ఉంటుందని తెలిసింది.అమ్మవారికి భక్తులు సమర్పించిన వెండి ఆభరణాలు చోరీకి గురికావడంతో గ్రామంలో ఆందోళన నెలకొంది. ఈ ఘటనకు సంబంధించి ఎవరికైనా అనుమానిత వ్యక్తుల గురించి సమాచారం తెలిసినా, చోరీ జరిగిన సమయంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా వెంటనే బ్రాహ్మణకొట్కూరు ఎస్సై మణికంఠకు సమాచారం అందించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామ ప్రజలు పోలీసులకు సహకరించి, చోరీకి సంబంధించిన వివరాలు తెలియజేయాలని కోరుతున్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో దేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి.. మండల మెజిస్ట్రేటివ్ ఆఫీసర్..

దేవి చౌక్ ప్రాంగణంలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు.సర్కిల్ ఇన్స్పెక్టర్ ...




**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) అక్టోబర్ 10:** గోకవరం ప్రశాంత వాతావర ణంలో దేవి చౌక్ అమ్మ వారి ఉత్సవాలు నిర్వహించే విధంగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు సహకరించాలని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ మూర్తి అన్నారు. శనివారం దేవి చౌక్ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్ట్ ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీసులకు సూచించారు. ఇటీవల కాలంలో ఆలయ కమిటీ సభ్యుల్లో తలెత్తిన వివాదాలను సామరస్యకరంగా పరిష్కరించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కమిటీ సభ్యులు మంచినీటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తాసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో గోవిందు, గోకవరం ఎస్సై పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా ప్రకటన

**అన్నమయ్య జిల్లా। రాయచోటి నియోజకవర్గంలిగాలివీడు**

**తేదీ: 10-10-2026**



వెలిగల్లు కుడి కాలువ నుంచి చెరువుకు నీటి పంపింగ్ ప్రారంభించిన డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు గాలివీడు మండలం గుండ్లచెరువు గ్రామం, దుగ్గనవారిపల్లి గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు వెలిగల్లు కుడి కాలువ నుంచి పైపులైన్ ద్వారా చెరువుకు నీటిని పంపింగ్ చేసే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ నీటి సరఫరా ద్వారా చెరువు కింద ఉన్న పంట పొలాలు సాగులోకి వచ్చి, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు వ్యవసాయ అభివృద్ధికి ఈ కార్యక్రమం దోహదపడనుంది. గ్రామస్తుల విజ్ఞప్తికి స్పందించి సాగునీటి సౌకర్యం కల్పించడంపై స్థానిక రైతులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# అబ్దుల్ కలాం స్కూల్లోబతకమ్మ సంబరాలు!..

**ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై!..**

**చివరిరోజు సద్దుల బతుకమ్మతోముగుస్తుంది!..**

**స్కూల్ ప్రిన్సిపాల్ మాదిరెడ్డి రామలక్ష్మి!..**





**వరరామచంద్రాపురం,అక్టోబర్10(ప్రజాజ్యోతి ప్రతినిధి)** అత్యంత ఘనంగా,ఎంగిలిపూలతో మొదలై సద్దులబతకమ్మతో అత్యంత ఘనంగాతెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే బతుకమ్మ సంబరాలు శనివారం అబ్దుల్ కలాంస్కూల్ ఆవరణలో అంబరాన్ని అంటాయి.వివరాలు ఇలా విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులుధరించి రంగు,రంగుల పూలనుపేర్చి, అలంకరించిన బతుకమ్మలచుట్టూ,చప్పట్లు, కోలాటం కొడుతూ, ఆడుతూ, ఒకలయ పద్ధతిలోఅడుగులు వేస్తూవలయం గాతిరుగుతూ బతుకమ్మ పాటలనుపాడారు. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్,యం.డి.సాదత్,స్కూల్ ప్రిన్సిపాల్, మాదిరెడ్డి రామలక్ష్మి,బతుకమ్మ సంబరాల విశిష్టత గురించి మాట్లాడుతూ బతుకమ్మ,పండుగనుభాద్రపదమాసం అమావాస్యనుండి తొమ్మిదిరోజులపాటు జరుపుకుం టారని, పేర్కొన్నారు. ఈబ తుకమ్మ(గౌరమ్మ)పండుగ లేదా సద్దులపండుగ దసరాకి రెండురోజుల ముందు వస్తుందని,తెలిపారు.బతుకమ్మ' అంటే"తల్లిదేవత బతికి రావాలి' లేదా 'జీవించుతల్లీ'అని అర్థమని గౌరీదేవిని(పార్వతీ దేవిని)ప్రకృతి రూపంలో కొలుస్తారని,వివరించారు. తంగేడు, గానుగు, బంతి, చేమంతి, గుమ్మడి, మందార, లిల్లీ,వంటి రంగురంగుల సహజపూలను తాంబాలంలో, శంఖాకారంలో (కోన్ ఆకారంలో) అందం గా ఓద్దీకరించి పేర్చు తారని, సూచించారు. ఎంగిలిపూవు బతుకమ్మతో మొదలై, అటుకుల బతుకమ్మ, ముద్ద పప్పుబతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ,అట్ల బతుకమ్మ,అలిగిన బతు కమ్మ, వేపకాయబతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ మరియు చివరి రోజున ఘనంగాసద్దుల బతుకమ్మ (పెద్ద బతుకమ్మ) జరుపుకుం టారని, వివరించారు.సాయంత్రం సమయంలోమహిళలు కొత్త బట్టలు ధరించి,బతుకమ్మ చుట్టూవలయంగాచేరి లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ అద్భుతంగా, నృత్యం చేస్తారని ఆతర్వాత వాటిని సమీపంలోని చెరువు ల్లోలేదా నీటిప్రవాహాల్లో నిమ జ్జనంచే స్తారని,తెలిపారు. ప్రతిరో జూనవధాన్యాలు, బెల్లం, నువ్వులు, అటుకులు, పప్పు లతో తయారుచేసిన ప్రత్యేక నైవేద్యాలను బతుకమ్మకు సమర్పిస్తారని స్పష్టం చేశారు. ఈ పండుగ ద్వారా నీటివనరులు, చెరు వుల పరిరక్ష ణతోపాటు కుటుంబంలో ఐక్యత,ప్రకృతిపట్ల ప్రేమ పెంపొం దుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు లహరి మీనా, అశ్విని, సుధా రాణి, భవాని, కనక మరియు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారం అభయాంజనేయ స్వామి

**శనివారాలు, మంగళవారాల్లో వేలాదిగా తరలివస్తున్న భక్తులు**

**108 ప్రదక్షిణలు చేస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం**





మైలవరం మండలం ఉప్పలపాడు గ్రామంలో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి శనివారం, మంగళవారం ఆలయానికి వేలాదిగా భక్తులు తరలివస్తుండటంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతోంది. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తున్నారు.

**పదేళ్ల క్రితం చిన్న ఆలయం.. నేడు భక్తుల సందడి!**

సుమారు పదేళ్ల క్రితం ఉప్పలపాడు గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయం చుట్టూ పెద్దగా అభివృద్ధి లేదు. ఆలయం మినహా పరిసర ప్రాంతమంతా చెట్లతో నిండి ఉండేది. సరైన రహదారి సౌకర్యం కూడా లేకపోయింది. అటువంటి పరిస్థితుల్లో వద్దిరాల గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే బ్రాహ్మణుడు ఎంతో కష్టపడి స్వామివారికి పూజలు నిర్వహిస్తూ వచ్చారు. ఆలయ నిర్వహణ బాధ్యతలను చూసుకుంటూ భక్తి శ్రద్ధలతో స్వామివారికి నిత్య పూజలు చేసేవారు.

**అన్నదానంతో ప్రారంభమైన సేవా కార్యక్రమం**

స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు అన్నదానం చేయాలనే సంకల్పం సత్యనారాయణకు కలిగింది. ఈ సంకల్పంతో ప్రారంభించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి వారం కొనసాగిస్తూ వస్తున్నారు. భక్తులకు అన్నప్రసాదం అందిస్తూ ఆధ్యాత్మిక సేవలో భాగస్వాములవుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూ ఉండటంతో స్వామివారి దర్శనానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

**108 ప్రదక్షిణలు.. భక్తుల ప్రగాఢ విశ్వాసం**

శ్రీ అభయాంజనేయ స్వామివారికి 108 ప్రదక్షిణలు చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు. ఈ నమ్మకంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని ప్రదక్షిణలు చేసి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ముఖ్యంగా శనివారం, మంగళవారాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటోంది. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరిం చుకుం టున్నాయి.

**తండ్రి బాటలో కుమారులు**

సత్యనారాయణతో పాటు ఆయన కుమారుడు పవన్ కుమార్ కూడా ఆలయంలో పూజా కార్యక్ర మాలు నిర్వ హిస్తూ స్వామి వారి సేవలో పాల్గొంటున్నారు. కుటుంబ సభ్యులు కలిసి పూజలు, అన్నదాన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఒకప్పుడు సరైన రహదారి సౌకర్యం కూడా లేని ప్రాంతంలో ఉన్న చిన్న ఆలయం నేడు భక్తుల రాకతో సందడిగా మారడం విశేషం. భక్తుల విశ్వాసం, పూజారి కుటుంబం చేస్తున్న సేవలు ఆలయానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొస్తున్నాయి.

# శ్రీ అద్దేపల్లి ప్రభుత్వ కళాశాలలో నూతన విద్యార్థులకు స్వాగతోత్సవ వేడుకలు






**పాలకొల్లు, ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.అక్టోబర్ 10,** పాలకొల్లులోని శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల నందు శనివారం సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు జరిపిన స్వాగతోత్సవ వేడుకలు కళాశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగాయి. సీనియర్ విద్యార్థుల ఆధ్వర్యంలో తొలుత జరిగిన స్వాగతోత్సవ సభకు కళాశాల ప్రిన్సిపాల్ డా కె రత్నమాణిక్యం అధ్యక్షత వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ అనేది జీవితానికి బలమైన పునాది వంటిదని, ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. అపారమైన అవకాశాలున్న సరికొత్త శాస్త్ర సాంకేతిక రంగాన్ని సంపూర్ణంగా అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మారుతున్న ప్రపంచ పోకడలకు అనుగుణంగా నిరంతరం సరికొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ, టెక్నాలజీ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను ఉపయోగించుకొంటూ విద్యార్థులు తమ కెరీర్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ శ్రీ వి సత్యనారాయణ వేముల మాట్లాడుతూ మూడు సంవత్సరాల పాటు క్రమశిక్షణతో ఇక్కడ అత్యుత్తమ విద్యను అందుకోవాలన్నారు.నేటి పోటీ ప్రపంచంలో కేవలం డిగ్రీ మార్కులే కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జ్, ఆర్థిక క్రమశిక్షణ మరియు లీడర్‌షిప్ క్వాలిటీస్ అలవర్చుకుని ప్రపంచ స్థాయి కెరీర్ అవకాశాలను దక్కించుకోవాలని విద్యార్థులకు సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా కె రత్నమాణిక్యం తమ స్వాగతోపన్యాసంలో నూతన విద్యార్థులందరికీ హృదయపూర్వక స్వాగతం పలికారు. కాలేజీలో ఉన్న సీనియర్ విద్యార్థులు కళాశాలకు వచ్చిన జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు.డిగ్రీ విద్య అనేది విద్యార్థులకు ఉత్తమ దశ అని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరటానికి క్రమశిక్షణతో గౌరవంతో అధ్యాపకుల బోధనలు విని మంచి భవిష్యత్తులోకి అడుగిడాలన్నారు. కళాశాలలో అత్యాధునిక వసతులను, ప్రయోగశాలలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని విద్యాపరంగా, పరిశోధనా రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు.కేవలం ఉద్యోగాలు సాధించే స్థాయిలోనే ఆగిపోకుండా సరికొత్త ఆవిష్కరణలతో స్వయం ఉపాధిని సృష్టిస్తూ ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సీపీడీసీ సభ్యులు అద్దేపల్లి మోహన్‌దాస్ మాట్లాడుతూ విద్యార్థులు నిత్య నూతన దృక్పథంతో ఉండి విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తూ కళాశాల కీర్తి ప్రతిష్టలు మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. కె. రామలింగేశ్వర రావు మాట్లాడుతూ తాను ఈ ఈ కాలేజీలోనే చదివానని అప్పుడు మాతో చదివిన వారంతా మంచి ఉద్యోగాలలో సాధించి జీవితంలో తెరపడ్డారని అన్నారు జి యస్ యన్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో అడిగినప్పుడు ఎక్కడినుండి ఉన్నత స్థానానికి ఎదగాలని అనుకోవాలన్నారు డిగ్రీ విద్యుత్ని సరిపెట్టుకోవాలనుకోకుండా యూనివర్సిటీ విద్యను అభ్యసించాలని కోరుకోవాలని అన్నారు ఈ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులు అన్ని విభాగాలలో ఉన్నారని వారి నుండి చక్కటి విద్యను అందుకుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు శ్రీ ఎన్ రామకృష్ణ, డా ఆర్ రాజేంద్ర ప్రసాద్, నాగార్జున రాజు, లు నూతన విద్యార్థులను అభినందించారు. సీనియర్, జూనియర్ల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని పెంచేలా సాగిన ఈ వేడుకల్లో విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి నిలిచి ఆకట్టుకున్నాయి.. సీనియర్ విద్యార్థుల బృందం అతిథులందరినీ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా బూసి వెంకటస్వామి, అకడమిక్ కోఆర్డినేటర్ జి సుమలత, జెకెసి కోఆర్డినేటర్ కె శామ్యూల్, జువాలజీ విభాగాధిపతి డా యం రామకృష్ణ, అధ్యాపకులు పి సునీల్ కుమార్, శేఖర్, జి షమీమ్, డా శ్రీరామ్ వి నరేంద్ర, డా వి. డి వి విజయలక్ష్మి, పితాని శ్రీనివాసరావు, జి డి శ్రీనివాసరావు, వంశీ సుబ్బరాయన్, సిహెచ్ రవికుమార్, పార్థసారధి, డి మన్మధరావు, స్వర్ణలత, ఆశాజ్యోతి, హెప్సిబారాణి, ఎమ్. శిరీష, వి రమేష్,మాధురి, రోహిత్ కుమార్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చెముడులంకలో ఉచిత మెగా వైద్య శిబిరం..

**ఆలమూరు అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలం చెముడులంక గ్రామంలోని శ్రీ కృష్ణదేవరాయ కాపు కళ్యాణమండపంలో శనివారం ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ నేతృత్వంలో ఉచిత మెగా వైద్య శిబిరం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. ట్రస్ట్ చైర్మన్ బూసి విద్యా ప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరాన్ని గ్రామ మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకట రత్నం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి ఉచిత శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాజమండ్రికి చెందిన ప్రముఖ ఆసుపత్రులైన శ్రీకర మల్టీ స్పెషాలిటీస్ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, శ్రీ రమా దంత వైద్యశాలల నిపుణులైన వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలతో పాటు గుండె, ఎముకలు-కీళ్లు, కంటి మరియు దంతాలకు సంబంధించిన పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.

**మహిళలకు ప్రత్యేక పరీక్షలు -ఉచిత కళ్లజోళ్ల పంపిణీ:**

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ లేడీ డాక్టర్లచే ఉచిత వైద్య పరీక్షలు చేయించారు. శిబిరంలో పాల్గొన్న రోగులందరికీ ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అలాగే, కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా ఆపరేషన్లు ప్రకటించడంతో పాటు, అవసరమైన వారికి 50% రాయితీపై కళ్లజోళ్లను త్వరలోనే అందజేస్తామన్నారు. ఈ మెగా వైద్య శిబిరంలో సుమారు 247 మంది రోగులు పాల్గొని ఉచిత వైద్య సేవలను, పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సేవా కార్యక్రమంలో నాగిరెడ్డి సత్యానందం, వడ్డి దొరయ్యనాయుడు, దూలం వీర వెంకట గనిరాజు, అడబాల వీర్రాజు, గుండుబోగుల రాంబాబు, ఎన్ఆర్ఐ రాయుడు వెంకటేశ్వరరావు, అడ్డాల సత్యనారాయణ రాజు, న్యాయవాదులు కె.ఎస్. బాపిరాజు, ముప్పిరి వెర్రియ్య, తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరిస్తూ ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ సేవలను కొనియాడారు.



# దేవరగట్టు బన్నీ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ వంశీధర్ గౌడ్

**ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులకు కీలక సూచనలు**

**హొళగుంద, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రసిద్ధ దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి దసరా ఉత్సవాలను పురస్కరించుకుని, దేవరగట్టులో బన్నీ ఉత్సవాల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లను పత్తికొండ డీఎస్పీ వంశీధర్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, అవసరమైన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. బన్నీ ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఉత్సవాల నిర్వహణలో భద్రత, శాంతిభద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్, పోలీస్ సిబ్బంది, అధికారులు, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





# బీసీల వారాహి ఆలయంపై దేవాదాయ శాఖ పక్షపాతమా?

**కొరిపెల్ల, కొవ్వూరు ఆలయాల విషయంలో వేర్వేరు వైఖరులెందుకు?**

**దేవాదాయ శాఖ ద్వంద్వ వైఖరిని విడనాడాలి.. బీసీ నేత వాసంశెట్టి రాజేశ్వరరావు డిమాండ్!**

**కాకినాడ, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** వారాహి అమ్మవారి ఆలయాల నిర్వహణ విషయంలో దేవాదాయ శాఖ అధికారులు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు ఆరోపించారు. కాకినాడ రూరల్ మండల పరిధిలోని కొవ్వూరు, కొరిపెల్ల గ్రామాల్లో ఉన్న వారాహి అమ్మవారి ఆలయాల విషయంలో అధికారులు అనుసరిస్తున్న భిన్న వైఖరిపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ప్రకటనలో దేవాదాయ శాఖ తీరును ప్రశ్నించారు. కరప--కాకినాడ రహదారిలోని కొరిపెల్ల గ్రామం వద్ద ఉన్న వారాహి అమ్మవారి ఆలయం, కొవ్వూరు గ్రామంలోని వారాహి అమ్మవారి ఆలయాలు భక్తుల విశ్వాసాన్ని పొందాయని రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఈ రెండు ఆలయాల విషయంలో దేవాదాయ శాఖ అధికారులు ఒకే విధమైన విధానాన్ని అనుసరించకుండా భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కొవ్వూరు గ్రామంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళ వారాహి అమ్మవారి ఆలయాన్ని ప్రతిష్ఠించి, భక్తులలో అమ్మవారిపై విశ్వాసాన్ని పెంపొందించారని ఆయన తెలిపారు. ఆలయానికి భక్తుల రాక పెరగడంతో దేవాదాయ శాఖ అధికారులు ఆలయ నిర్వహణ విషయంలో జోక్యం చేసుకుని, నిర్వాహకులకు ఇబ్బందులు కలిగించి, ఆలయాన్ని శాఖ పరిధిలోకి తీసుకున్నారని ఆరోపించారు. అదేవిధంగా కొరిపెల్ల గ్రామంలోని వారాహి అమ్మవారి ఆలయాన్ని కూడా స్వాధీనం చేసుకుంటామని నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారని చెప్పారు. అయితే, ఆ ఆలయ నిర్వాహకులు చేసిన ప్రయత్నాల అనంతరం ఆలయాన్ని తిరిగి వారికే అప్పగించారని పేర్కొన్నారు. ఒక ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకుని, మరో ఆలయాన్ని తిరిగి నిర్వాహకులకు అప్పగించడం వెనుక ఉన్న కారణాలను అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

**బీసీలకు ఒక న్యాయం.. ఇతరులకు మరో న్యాయమా?**

ఆలయాల నిర్వహణలోనూ కులాల ఆధారంగా భిన్న వైఖరులు ప్రదర్శించడం సమంజసం కాదని రాజేశ్వరరావు అన్నారు. కొవ్వూరు వారాహి అమ్మవారి ఆలయాన్ని కూడా కొరిపెల్ల ఆలయం మాదిరిగానే తిరిగి దాని నిర్వాహకులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై అవసరమైతే న్యాయపోరాటం చేస్తానని స్పష్టం చేశారు. బీసీ మహిళలు, బీసీ వర్గాలకు చెందిన ఆలయ నిర్వాహకుల పట్ల అన్యాయం జరుగుతోందన్న భావన ప్రజల్లో కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఆలయాల స్వాధీనం, నిర్వహణకు సంబంధించిన నిబంధనలను రెండు ఆలయాల విషయంలోనూ సమానంగా అమలు చేయాలని కోరారు. ఈ అంశంపై రాష్ట్రంలోని బీసీ సంఘాలతో చర్చించి, తదుపరి కార్యాచరణ రూపొందిస్తామని వాసంశెట్టి రాజేశ్వరరావు తన ప్రకటనలో తెలిపారు.



# నవోదయ విద్యాలయంలో ఘనంగా మానసిక ఆరోగ్య వారోత్సవాలు

**--ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన..**

**--పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం**

**కాకినాడ జిల్లా అక్టోబర్ 10(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పెద్దాపురంలోని పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను ఏడు రోజులపాటు నిర్వహించారు. విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం, భావోద్వేగ నియంత్రణ, ఒత్తిడి నిర్వహణ, సానుకూల ఆలోచనలు, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. వారోత్సవాల్లో భాగంగా పోస్టర్ తయారీ, కథా రచన, ఆశువుగా ప్రసంగం, కృతజ్ఞతాభావం, నృత్యం, పాటలు, సంగీతం, మిమిక్రీ, ఏకపాత్రాభినయం, మైమ్, పాత్రధారణ, నాటికల పోటీలు నిర్వహించారు. పీజీటీ బయాలజీ ధనలక్ష్మి హార్మోన్ల సమతుల్యత, భావోద్వేగాల వ్యక్తీకరణపై వివరించారు. కౌన్సిలర్ నగేశ్ అహం, అచిత్తు, అధ్యహం భావనలను వివరిస్తూ మానసిక సమతుల్యత ప్రాధాన్యాన్ని తెలియజేశారు. పీజీటీ హిస్టరీ జగన్మోహన్ రావు, కౌన్సిలర్ నగేశ్ ఒత్తిడి నిర్వహణపై అవగాహన కల్పించారు. పీజీటీ మ్యాథ్స్ చక్రవర్తి, నగేశ్ కోపాన్ని నియంత్రించుకునే పద్ధతులను వివరించారు. పీజీటీ ఇంగ్లీష్ సనపాల సత్యనారాయణ మానసిక సమస్యలు దీర్ఘకాలంగా వేధిస్తే నిపుణులను సంప్రదించి అవసరమైన చికిత్స పొందాలని సూచించారు. పీఈటీ జనార్దన్ నాయుడు, నగేశ్ మేధస్సు, భావోద్వేగ అవగాహన, సామాజిక నైపుణ్యాల ప్రాధాన్యాన్ని వివరించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కౌన్సిలర్ నగేశ్ కండరాల సడలింపు వ్యాయామ పద్ధతి, మైండ్‌ఫుల్‌నెస్‌పై అవగాహన కల్పించారు. పీజీటీ సైన్స్ మధుబాలరావు శరీరం, మెదడు, మనసు మధ్య సంబంధాలను శాస్త్రీయంగా వివరించారు. కౌన్సిలర్ కృష్ణవేణి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మానసిక ఆరోగ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎస్ శరత్ చంద్రకీర్తి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యానికి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం ముఖ్యమన్నారు. వ్యాయామం, ధ్యానం, ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకోవాలని, ఇతరులకు సహాయ సహకారాలు అందిస్తూ సంతోషంగా జీవించాలని సూచించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులకు నిర్వాహకులు కౌన్సిలర్లు నగేశ్, కృష్ణవేణి కృతజ్ఞతలు తెలిపారు.




## దేవీ నవరాత్రి, దసరా మహోత్సవాల సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రామిరెడ్డి గారికి అహ్వానం



**బనగానపల్లె:అక్టోబర్=10 ప్రజాజ్యోతి** కాటసాని రామిరెడ్డి స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారికి దసరా మహోత్సవ ఆహ్వాన పత్రికను అందచేసిన అవుకు గ్రామ ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఈకార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మల్లెల సునీల్ కుమార్,ఆర్యవైశ యువజన సంఘం అధ్యక్షుడు తాళేపల్లి సురేష్ బాబు,మేడం ఆంజనేయులు,తల్లం నాగభూషణం,బచ్చు నాగరాజు,గుటూర్ సుదర్శన్,తాలేపల్లి రాజేష్ ,రాగూర్ రామయ్య ,సుఖేష్,పెండెకంటి సాయి ప్రసాద్ పాల్గోన్నారు.

## జనసేన ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీలో చింతూరు నేతలకు చోటు

**చింతూరు అక్టోబర్ 10 ప్రజాజ్యోతి ప్రతినిధి రాజుపూసం** రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం జనసేన పార్టీ ఏర్పాటు చేసిన ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీలో చింతూరు మండలానికి చెందిన నలుగురు నాయకులకు చోటు లభించింది. బేడే సతీష్, తీగల రవి, తీగల కవిత, పయ్యాల నాగేశ్వర రావులను కమిటీ సభ్యులుగా నియమించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి అవసరమైన కార్యాచరణ రూపొందించడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం సాధించడం, అభ్యర్థుల ఎంపికలో సహకరించడం, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం వంటి అంశాల్లో ఈ కమిటీ కీలకంగా వ్యవహరించనుంది. చింతూరు మండలానికి చెందిన నలుగురు నాయకులకు ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీలో అవకాశం కల్పించడంపై మండలంలోని జనసైనికులు, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నలుగురు నాయకులకు అభినందనలు తెలియజేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమష్టిగా కృషి చేసి జనసేన పార్టీ విజయానికి తోడ్పడాలని ఆకాంక్షించారు.



## చింతలూరు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో వైభవంగా చండీ హోమం.



**ఆలమూరు, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలం చింత లూరులో కొలువై ఉన్న శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శనివారం చండీ హోమం పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహిం చారు. అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాం క్షిస్తూ ఈ పవిత్ర హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, లోకకల్యాణం కోసం ప్రార్థనలు చేశారు.అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని, సమాజం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తూ పూజా కార్యక్రమాన్ని భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించారు. చండీ హోమం ద్వారా అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ప్రసరించాలని, అందరికీ మేలు జరగాలని ఆకాంక్షించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఉండవల్లి వీర్రాజు చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వీరి అప్పారావు గౌడ్, ధర్మకర్తల మండలి సభ్యులు, అమ్మవారి భక్తులు, మహిళలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విక్కిఫౌడేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అన్నదానం




**కోవెలకుంట్ల:అక్టోబర్=10 ప్రజాజ్యోతి** శనివారం కోవెలకుంట్ల వాస్తవ్యులు కీ. శే. బండపల్లి. సుబ్బన్న గారి (రిటైర్డ్ టీచర్ ) జ్ఞాపకార్థం వారి భార్య బి. నాగమ్మ పెద్ద మనవరాలు. బి. మని చందన మనవడు. వేణుమాధవ్ చిన్న మనవరాలు. బి. కార్తీక శ్రీ సాయి గారు విక్కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు అన్నదానం చేసారు కావున కీ. శే. బండపల్లి. సుబ్బన్న గారి ఆత్మ శాంతించాలని మనస్ఫూర్తిగా దేవుణ్ణి కోరుకుంటున్నారు.

# ప్రత్తిపాడు జనసేన స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ నియామకం..

**ఎన్నికల సన్నాహాల్లో భాగంగా క్షేత్రస్థాయి సమాచార సేకరణకు ప్రత్యేక కమిటీ.. సమన్వయకర్తగా గొర్లి నాగేశ్వరరావుకు కీలక బాధ్యతలు..**

**శంఖవరం: అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నాహకంగా జనసేన పార్టీ సంస్థాగతంగా సమాయత్తమవుతోంది. ఎన్నికలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించి, ఆ వివరాలను పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కమిటీకి అందించేందుకు ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో స్థానిక ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీని పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియమించారు. ఎన్నికల సన్నద్ధతను మరింత పటిష్టం చేయడం, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితులను అంచనా వేయడం, స్థానికంగా ఉన్న రాజకీయ, సామాజిక పరిస్థితులపై సమాచారాన్ని సేకరించి పార్టీ నాయకత్వానికి అందించడం ఈ కమిటీ ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కమిటీలో అసెంబ్లీ సమన్వయకర్తలుగా మాజీ శాసనసభ్యులు వరపుల సుబ్బారావు,మెడిశెట్టి సూర్యకిరణ్, గొర్లి నాగేశ్వరరావులకు బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా జనసేన నాయకుడు గొర్లి నాగేశ్వరరావుకు అసెంబ్లీ స్థాయి సమన్వయ బాధ్యతలు కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానికంగా పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడం, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారాన్ని క్రోడీకరించి ఉన్నత స్థాయి కమిటీకి చేరవేయడంలో సమన్వయకర్తల పాత్ర కీలకం కానుంది. కమిటీ నిర్వహణకు సంబంధించి నిర్వాహక దళ్‌లో 32 మందికి బాధ్యతలు అప్పగించారు. వీరిలో పెంటకోట మోహన్, కొప్పన వీర రాఘవరావు, వజ్రంగి శ్రీనుబాబు, దొడ్డి శ్రీనివాస్, ఎస్. జయబాబు, రావూరి వెంకటేశ్వరరావు, అమరాది సాంబశివరావు, మర్లపూడి శేఖర్, తలపంటి అప్పారావు, కుండల సాయి మనీంద్ర, గొర్లి రాజాబాబు, అచ్చె గోవిందు, గంగిరెడ్డుల బాలాజీ, జు. సరస్వతి, పబ్బు శివకుమార్, కె. వీర పద్మరాజు, ఎస్. వీర వెంకట సత్యనారాయణ, పక్కుర్తి సతీష్, తుమ్మల సత్యేంద్రనాథ్, కాక్రా రమేష్‌బాబు, బండేలా సత్యనారాయణ, ఉమ్మాది వెంకటలక్ష్మి, మేకల కృష్ణ, కలరి శ్రీను, గొల్ల కొండరావు, పెదిరెడ్ల వెంకటరాజీవ్, మాదెం సింహాద్రి, దొండా రాజమణి, అవల వి.వి. సత్యనారాయణ, కీర్తి కుమార్, నల్లాల రామకృష్ణ, కొరుప్రోలు రమేష్ ఉన్నారు. అదేవిధంగా సపోర్ట్ టీంలో యర్రా వీరబాబు, కోలా నాగబాగు, సోమిరెడ్డి కుప్రాజు, సీరం వీర వెంకట సత్యనారాయణ, రామకుర్తి కామేశ్వరరావులకు చోటు కల్పించారు. అసెంబ్లీ సమన్వయకర్తలు, నిర్వాహక దళ్, సపోర్ట్ టీం సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ స్థానిక ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి పార్టీ పార్లమెంట్ కోఆర్డినేషన్ కమిటీకి అందించనున్నారు. ఈ నియామకాలతో ప్రత్తిపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీ స్థానిక ఎన్నికల సన్నాహాలకు కార్యాచరణ ప్రారంభించినట్లయింది. క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల



భాగస్వామ్యంతో గ్రామాలు, స్థానిక సంస్థల స్థాయిలో పార్టీ పరిస్థితులను సమీక్షించి, ఎన్నికల వ్యూహార చనకు అవసరమైన సమాచారాన్ని పార్టీ నాయకత్వానికి అందిం చడంపై కమిటీ దృష్టి సారించనుంది.

## జనసేన స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ ప్రక్రియలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ఏడుగురు నాయకులకు చోటు

క్షేత్రస్థాయి సమాచార సేకరణలో కీలక బాధ్యతలు




**పిఠాపురం (ప్రజా జ్యోతి)** జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన కాకినాడ జిల్లా పార్లమెంటరీ కమిటీ సమన్వయకర్త, నిర్వాహక్ దళ్‌లో పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఏడుగురు నాయకులకు స్థానం కల్పించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులకు ఈ అవకాశం లభించింది. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పిఠాపురం నియోజకవర్గానికి చెందిన నాయకులు కమిటీలో చోటు దక్కించుకున్నారు.

వారిలో:

1. బుర్రా దివ్యరాజ్ -- మల్లం గ్రామం
2. వాకపల్లి దేవి సూర్యప్రకాష్ -- కందరాడ గ్రామం
3. ఓదురి కిషోర్ -- చేబ్రోలు గ్రామం
4. పెంకే జగదీష్ -- చిత్రాడ గ్రామం
5. దొడ్డి దుర్గాప్రసాద్ -- ఉప్పాడ గ్రామం
6. వేగిశెట్టి సూర్యనికల్ -- రావివరిపోదు గ్రామం
7. కోలా దుర్గాదేవి -- పిఠాపురం పట్టణం

ఈ కమిటీ సభ్యులు కాకినాడ జిల్లా పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి క్షేత్రస్థాయి సమాచార సేకరణలో కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

పార్టీ సంస్థాగత పరిస్థితి, నాయకులు, జనసైనికుల పనితీరు, స్థానిక రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహ అభ్యర్థుల వివరాలు, కూటమి పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించనున్నారు. సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి నివేదికల రూపంలో పార్లమెంటరీ కమిటీకి అందించనున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో సన్నద్ధం చేయడం, నియోజకవర్గాల వారీగా రాజకీయ పరిస్థితులను అంచనా వేయడం, ఎన్నికల వ్యూహాల రూపకల్పనలో ఈ నివేదికలు కీలక పాత్ర పోషించనున్నాయి. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న పిఠాపురం నియోజకవర్గ నాయకులకు ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల జనసేన నాయకులు, జనసైనికులు, కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# అగ్రిగోల్డ్ డిపాజిటర్ల ఒరిజినల్ పత్రాలు నమోదు కార్యక్రమం

**ముత్తుకూరు, అక్టోబర్ 10( ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ డిపాజిటర్ల ఒరిజినల్ బాండ్ పేపర్లను నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టిందని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముత్తుకూరు మండల కమిటీ శనివారం ప్రజా జ్యోతి కి తెలియజేసింది. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని ఎన్నికల హామీలోపెట్టి ఉన్నట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అగ్రిగోల్డ్ బాధిత డిపాజిటర్లకు డబ్బులు చెల్లించే కార్యక్రమాన్ని తీసుకున్న నేపథ్యంలో సిఐడి శాఖ ద్వారా వివరాలు నమోదు చేస్తుందని అసోసియేషన్ తెలియజేసింది. ఈనెల 12వ తేదీన నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ముత్తుకూరు మండల అగ్రిగోల్డ్ డిపాజిటర్ల నుంచి ఒరిజినల్ పత్రాలు పరిశీలన కార్యక్రమాన్ని చేస్తూ వివరాలు నమోదు చేస్తుందని అసోసియేషన్ పేర్కొంది. డిపాజిటర్లు సంబంధిత పత్రాలు




తీసుకొని అక్కడకు రావాలని కోరింది. అగ్రిగోల్డ్ డిపాజిటర్లు తమ వద్ద ఉన్న ఒరిజినల్ పత్రాలతో పాటు ఆధార్, పాన్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను తమ వెంట తీసుకురావాలని అసోసియేషన్ పేర్కొంది. ఇప్పటికే అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు సమాచారం ఇచ్చి ఉన్నామని అసోసియేషన్ తెలిపింది.

# గొల్లప్రోలు జనసేనలో నెమల రమేష్, బసా చిట్టిబాబుకు కీలక బాధ్యతలు!

**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు టౌన్ జనసేన పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధిష్ఠానం నెమల రమేష్, బసా చిట్టిబాబులకు కీలక బాధ్యతలు అప్పగించింది. స్థానిక ఎన్నికల కోఆర్డినేషన్ దళ్ సభ్యులుగా వీరిని నియమించడంతో గొల్లప్రోలు జనసేన శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నెమల రమేష్ తనదైన గుర్తింపు తెచ్చుకున్నారు. అదేవిధంగా, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానంటూ భరోసా కల్పించే ప్రజా నాయకుడిగా బసా చిట్టిబాబు పేరు సంపాదించుకున్నారు. వీరి సేవలను గుర్తించి పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించడంపై స్థానిక నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి వీరిద్దరూ సమన్వయంతో కృషి చేస్తారని జనసేన శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. వీరి నాయకత్వంలో గొల్లప్రోలు టౌన్‌లో జనసేన పార్టీ మరింత బలోపేతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. నూతన బాధ్యతలు చేపట్టనున్న నెమల రమేష్, బసా చిట్టిబాబులకు




మేడిశెట్టి నాగమణి పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఒంగోలు కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కాటేపోగు జాన్ మాదిగ పిలుపు**

**ప్రజా జ్యోతి నందికొట్కూరు** సింగరాయకొండలోని చైతన్య నవోదయ ప్రైవేట్ కోచింగ్ సెంటర్‌లో చదువుతున్న తౌశిక్ అనుమానాస్పద మృతి, ఆయన తల్లి మౌలాబి ఆత్మహత్యకు కారకులైన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఒంగోలులో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నందికొట్కూరు మండల అధ్యక్షుడు కాటేపోగు జాన్ మాదిగ పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాలు, పేద ముస్లిం మైనారిటీలకు అన్యాయం జరుగుతున్నా పాలకులు స్పందించక పోవడం బాధాకరమని జాన్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఏ వర్గానికి అన్యాయం జరిగినా స్పందిస్తూ సమానత్వం కోసం ఉద్యమాలు



నడిపిన నాయకుడు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు తిక్కస్వామి మాదిగ, ఉపాధ్యక్షులు సాయి మాదిగ, మద్దిగట్ల రాజు మాదిగ, మాజీ టౌన్ అధ్యక్షుడు నవీన్ మాదిగ, రవి మాదిగ, సీనియర్ నాయకులు ప్రసాద్ మాదిగ, ప్రేమరాజు మాదిగ, ఏబీఎం పాలెం నాయకులు బాలరాజు మాదిగ, మహేష్ మాదిగ, రాజేష్ మాదిగ, రాజు మాదిగ, స్వాములు మాదిగ, చిన్న మాదిగ, సందీప్ మాదిగ, సాల్మన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## చొప్పెల్ల పాత పోస్టాఫీస్ వీధిలో శ్రీ బాల వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అన్న సమారాధన.

**ఆలమూరు అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలోని పాత పోస్టాఫీస్ వీధిలో శ్రీ బాల వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యములో గణపతి నవరాత్రులు వేడుకల అనంతరం శనివారం అత్యంత ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి చొప్పెల్ల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సుమారు



4500 మందికి పైగా భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారని, అన్నసమారాధన కార్యక్రమం విజయవంతం కావడానికి విరాళాలు అందించిన దాతలకు, పాల్గొన్న భక్తులకు, గ్రామ ప్రజలకు,శ్రీ బాల వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యంగా అన్నప్రసాదం వడ్డనలో సేవలందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఇక్కడ గణపతి నవరాత్రులు ఉత్సవాలు జరపడం ఇది 16 వ సంవత్సరం అని, ఈ సంవత్సరం కూడా దాతల సహాయ సహకారాలతో అత్యంత ఘనంగా అన్నసమారాధన జరిగిందని శ్రీ బాల వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు సుంకర వెంకన్న, జి సత్యనారాయణ,పాలూరి చినకాపు,తోరాటి వీర్రాజు(రాజు),తోరాటి నవీన్, వంగా సురేష్,సూదా తేజ, సూదా లోకేష్, సుంకర సురేష్, నరుకుల రాము,నరుకుల లక్ష్మణ్, గంధం ప్రసాద్, మద్ది సూరిపండు, మద్ది నాగు, జగత మణికంఠ, సుంకర రామకృష్ణ,వంగా భగవాన్,వంగా నాని, శెనక్కాయల సత్యనారాయణ, జి కమల కుమార్, ఆకుల దుర్గ ప్రసాద్ లు తెలియజేసారు.

## మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు పివైఎల్,పిడిఎస్ యు మద్దతు



**బుట్టాయగూడెం అక్టోబర్ 10:-(ప్రజాజ్యోతి):-** కోటరా మచంద్రపురం ఐటిడిఎ కార్యాలయం వద్ద మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె శనివారం ఐదవరోజు కు చేరింది. ఐదవ రోజు సమ్మెకు పి వై ఎల్, పి డి ఎస్ యు మద్దతు పలికాయి.ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా కన్వీనర్ తగరం బాబురావు, డివిజన్ అధ్యక్షులు కెచ్చేల పోతిరెడ్డి, అడ్వకేట్ బి శ్యాంబాబు మాట్లాడుతూ దాదాపుగా 15 సంవత్సరాలపైగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాలను శాంతియుతంగా అడుగుతున్నప్పటికీ వారి సమస్యను పరిష్కరించకపోవడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం అని అన్నారు. అందుకనే వారు చేసే ఈ సమ్మె పోరాటానికి మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు.వారి పనికి సమాన వేతనం ఇవ్వాలని,తక్షణమే 100% గ్రాస్ వేతనం ఇవ్వాలని, అదేవిధంగా రెగ్యులర్ చేయాలని, హెచ్‌ఆర్‌ఏ, డిఏ లను, ఉద్యోగ భద్రతను, హెల్త్ కార్డులను, ఈఎస్‌ఐ సదుపాయాలను కల్పించాలని అన్నారు.ఉద్యోగం చేస్తూ మరణించిన కుటుంబానికి 50 లక్షలు రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగము ఇవ్వాలని, ఉద్యోగం చేస్తూ అనారోగ్య బారిన పడితే సిక్ లీవ్ లను ఇవ్వాలని అన్నారు.ఉద్యోగులు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి తక్షణమే పరిష్కారించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోపి వై ఎల్ డివిజన్ కార్యదర్శి గురుగుంట్ల ప్రసాద్ రెడ్డి, నడపాల ముక్కారెడ్డి, కరకాల నడిపి రాజు, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ పాల్గొన్నారు.

## చెన్నూరులో టీడీపీకి బిగ్ షాక్ - కూటమి పాలనపై విసుగుతో 50 మైనార్టీ కుటుంబాలు వైసీపీలోకి జంప్!



**చెన్నూరు / కడప:** కూటమి ప్రభుత్వ మోసపూరిత హామీలు, మైనార్టీలను పట్టించుకోని వైఖరితో విసిగిపోయిన చెన్నూరు టౌన్ మైనార్టీలు టీడీపీకి గుడ్ బై చెప్పారు. చెన్నూరు టౌన్ లో మైనార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో 50 కుటుంబాలు ఒక్కసారిగా తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కడప జిల్లా వైసీపీ అధ్యక్షులు, ఫైర్ బ్రాండ్ లీడర్ పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వారందరికీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

**అసలు విషయం ఏంటంటే...**

జగనన్న హయాంలో మైనార్టీలకు దక్కిన గౌరవం, సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వంలో కరువయ్యాయని, టీడీపీలో ఉంటే భవిష్యత్తు లేదని గ్రహించే వారంతా వైసీపీ గూటికి చేరుకున్నారని స్థానిక నాయకులు ఘాటుగా విమర్శించారు. ఈ చేరికలతో చెన్నూరు టౌన్ లో టీడీపీ దాదాపు ఖాళీ అయినట్లేనని, రానున్న రోజుల్లో ఇంకా వందల కుటుంబాలు వైసీపీలోకి క్యూ కట్టబోతున్నాయని వైఎస్ఆర్సిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ ముఖ్య నాయకులు, మైనార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

## విశాఖలో తమ్మిరెడ్డి శివశంకరరావు తో వరుపుల సుబ్బారావు భేటీ...

ప్రత్తిపాడు నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై ఆసక్తికర చర్చ...



**శంఖవరం: అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి న్యూస్)** (ఎం. ఎస్.ఎం.ఈ) రాష్ట్ర డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకరరావును ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు వరుపుల సుబ్బారావు, ప్రత్తిపాడు నియోజకవర్గ యువ నాయకులు వరుపుల సత్య సూరిబాబు శనివారం విశాఖపట్నంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి శివశంకరరావుకు వరుపుల సుబ్బారావు, వరుపుల సత్య సూరిబాబు ఆత్మీయంగా పలకరించి తమ అభివాదాలు తెలియజేశారు. నాయకుల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సమావేశం జరిగింది. జనసేన పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఒకచోట కలవడంతో పార్టీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది. రాష్ట్ర స్థాయిలో పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్న తమ్మిరెడ్డి శివశంకరరావును ప్రత్తిపాడు నియోజకవర్గ నాయకులు కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీ సందర్భంగా నాయకులు పరస్పరం యోగక్షేమాలు తెలుసుకుంటూ మర్యాదపూర్వకంగా సంభాషించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర స్థాయి నాయకత్వానికి, నియోజకవర్గ నాయకులకు మధ్య సత్సంబంధాలు మరోసారి ప్రస్ఫుటమయ్యాయి. ఈ మర్యాదపూర్వక భేటీలో వరుపుల సుబ్బారావు, వరుపుల సత్య సూరిబాబు పాల్గొన్నారు.

## శ్రీ చక్ర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో.. అంగరంగ వైభవంగా.. శరన్నవరాత్రుల మహాటరీత్సవములు



**ప్రజా జ్యోతి నందికొట్కూరు** నందికొట్కూరులో నవరాత్రులలో మొదటి రోజు శనివారం స్థానిక శ్రీ చక్ర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు శరన్నవరాత్రుల మహోత్సవములు. అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి. ఈ అమ్మవారికి వేకువ జామున సుప్రభాత సేవతో ప్రారంభమై అమ్మవారికి విశేష అభిషేకము, పంచామృతాలతో, పంచ ద్రవ్యములతో విశేష అభిషేకము, తదనంతరము గోపూజ , పతాకావిష్కరణ,కలశ పూజలు కుంకుమార్చన, విశేష పూజలు సాధారణ పూజలు, తదనంతరము మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగము. ఈరోజు అమ్మవారు మూలవిరాట్ మరియు ఉత్సవమూర్తి భక్తులకు బాలాత్రిపురసుందరి దేవి గా దర్శనం ఇచ్చారు అని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు భీమిశెట్టి జయరామకృష్ణ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం, వాసవి మహిళా మండలి, వాసవి సేవాదళ్ ఆవోపా, మిత్ర సంఘాల సభ్యులురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం:బీసీ సంఘాలు జేఏసీ అధ్యక్షుడు అశ్వర్థ యాదవ్



**గుంతకల్లు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని బీసీ సంఘాలు జేఏసీ అధ్యక్షుడు అశ్వర్థ యాదవ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలమైన సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంని వారి కుటుంబ సభ్యుల పైన ఇష్టానుసారీ రీతిలో విమర్శిస్తే చట్ట ప్రకారంగా వెళ్తామని, అగ్రవర్ణాలకు చెందిన మహేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే పై తప్పుడు మాటలు మాట్లాడుతూ, ప్రచారం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అతని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైఎస్ఆర్ పార్టీ కోరారు. పార్టీలో ఎదగాలంటే కష్టపడి పని చేయాలి తప్ప రాజ్యాంగ హోదాలో ఉన్న వ్యక్తులపైన విమర్శలు చేస్తే కారని ఇలాంటి కారుకూ తలు కూసిన బోరుగడ్డ అనిల్ కుమార్ పరిస్థితి వీళ్ళకి పడుతుందని హెచ్చరించారు. రాజకీయప రంగా విమర్శించడం తప్పు కాదు వ్యక్తిగత దూషణలు తప్పన్నారు. గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధి బాటలో రాష్ట్రంలోనే ముందంజలో ఉందన్నారు. అభివృద్ధి చేసిన వ్యక్తి పైన ఇలాంటి చిల్లర మాటలు మానుకోవాలని హెచ్చరిం చారు. ఎమ్మెల్యే హోదాలో ఉన్న వ్యక్తి పైనే ఇలాంటి మాటలు మాట్లాడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నించారు. అందుకే బీసీ రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 34% రిజర్వేషన్ చట్టబద్ధత చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను గౌరవిస్తూ బీసీ కులగనన బయటపెట్టి జనాభా దామాషా పద్ధతి ప్రకారం బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని ఆ రిజర్వేషన్లను పార్లమెంటు లో సవరణ చేసి తొమ్మిదో షెడ్యూల్లో పెట్టి తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు అయింది వాటికి నిధులను వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద రెడ్డి యాదవ్, మధు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ఎఫెక్ట్.. రైతన్నకు కన్నీటి కష్టాలు...!

### వర్షాభావంతో వాడిపోయిన పత్తి పంట..పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరేనా...?

### పంట నష్టంతో అన్నదాతల ఆవేదన.. ప్రభుత్వ పరిహారం కోసం ఎదురుచూపులు

**హోళగుంద, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట కళ్ల ముందే ఎండిపోతుంటే అన్నదాతల గుండెల్లో ఆవేదన ఉప్పొంగుతోంది. వర్షాలు కురిసి పంటలు చేతికొస్తాయని ఆశించిన రైతులకు వర్షాభావ పరిస్థితులు నిరాశను మిగులుస్తున్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి, నేలలో తేమ శాతం పడిపోవడంతో పత్తి పంటలు వాడిపోయాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పచ్చగా ఉండాల్సిన పత్తి మొక్కలు ఎండిపోయి, కాయలు దెబ్బతిన్న దృశ్యాలు రైతుల దుస్థితికి అద్దం పడుతున్నాయి.

**పెట్టుబడులు భారమే.. దిగుబడిపై ఆశలు ఆవిరే!**

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో మండల పరిధిలోని రైతులు తమ పంట పొలాలలో దాదాపు 31 వేల ఎకరాలలో పత్తి పంట, 2 వేల ఎకరాలలో కందులు, 300 ఎకరాలలో వేరుసెనగ, 500 ఎకరాలలో జొన్న, 100 ఎకరాలు మొక్కజొన్న పంటను సాగు చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా రైతులు పత్తి పంట భారీగా వేసుకోవడంతో ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవకపోవడంతో పత్తి పైరు పెరగక ఉన్న పైరుకు కేవలం ఒక్క కాయతో పత్తి దిగుబడి అందడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.పత్తి సాగు కోసం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల రూపంలో భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులకు ప్రకృతి ప్రతికూలంగా మారింది. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పంట ఎదుగుదల దెబ్బతిని, ఆశించిన దిగుబడి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రైతులు వాపోతున్నారు.ఇప్పటికే పెరిగిన సాగు ఖర్చులతో సతమతమవుతున్న అన్నదాతలకు పంట నష్టం మరింత భారంగా మారుతోంది. పంట చేతికొస్తే



అప్పులు తీర్చుకోవచ్చని భావించిన రైతులకు ఇప్పుడు భవిష్యత్తుపై బెంగ పట్టుకుంది.పంటలు ఎండిపోయినా తమకు న్యాయం ఎప్పుడు జరుగుతుందోనని రైతులు ఎదురుచూస్తున్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించి, వర్షాభావంతో దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేసి హోళగుంద మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన రైతులను గుర్తించి నష్టపరిహారం అందించడంతో పాటు, అవసరమైన వ్యవసాయ సలహాలు అందించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి.. అన్నదాతకు భరోసా కల్పించాలి!**

ఒకవైపు ఎండలు.. మరోవైపు వర్షాల కొరత.. ఇంకోవైపు పెట్టుబడుల భారం.. ఇలా అన్నదాతలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని,రైతులకు



సకాలంలో పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. రైతు కష్టానికి తగిన ఫలితం దక్కాల్సిన సమయంలో పంటలు ఎండిపోవడం వ్యవసాయ రంగంలో నెలకొన్న సంక్షోభానికి నిదర్శనంగా నిలుస్తోంది.

ఫోటో క్యాప్షన్: వర్షాభావంతో ఎండిపోతున్న పత్తి పంట.. పెట్టుబడులు నష్టపోయి పరిహారం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలు.

# ఆదిత్య స్కూల్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు







### సంప్రదాయ దుస్తుల్లో అలరించిన విద్యార్థులు

### ఆకట్టుకున్న బతుకమ్మ ఆటపాటలు

### సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిదీ: పాఠశాల యాజమాన్యం

**ఎటపాక, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** “బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..” అంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులు లయబద్ధంగా చేసిన నృత్యాలు పాఠశాల ఆవరణలో పండుగ శోభను సంతరించుకునేలా చేశాయి. ఎటపాక మండలం తోటపల్లిలోని శ్రీ ఆదిత్య స్కూల్‌లో శనివారం బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. విద్యార్థినులు రంగురంగుల తంగేడు, గునుగు, బంతి పూలతో బతుకమ్మలను తీర్చిదిద్ది పాఠశాలకు తీసుకువచ్చారు. ముంగిట్లో తీర్చిదిద్దిన రంగవల్లుల నడుమ బతుకమ్మలను ఉంచి, విద్యార్థినులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వస్త్రధారణలో చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణం నెలకొనడంతో అటుగా వెళ్లే బాటసారులు సైతం ఆగి వేడుకలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కడియాల వెంకట్, ప్రిన్సిపాల్ వెంకట రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి ఆధునిక కాలంలో యువత పెడదోవ పట్టకుండా ఉండాలంటే వారిలో నైతిక విలువలు, భక్తి భావం, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని, తల్లిదండ్రులు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో ఏటా ఇలాంటి పండుగలను ఘనంగా నిర్వహిస్తూ విద్యార్థులకు ఆచార వ్యవహారాలను తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ఇంచార్జ్ మల్లిక, ఉపాధ్యాయులు సంధ్య, నాగేశ్వరరావు, ప్రసన్న, శ్రీను, వరలక్ష్మి, నాగేంద్రమ్మ, జయంతి, వెంకటలక్ష్మి, శ్రీనివాసరావు, ఇమాన్సి, శివదేవి, శిరీష, ఆస్మా, స్వాతితో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కరోనాసమయంలోప్రాణాలు పన్నంగాపెట్టిసేవలందించాం!..

### మౌనదీక్షతోనైనా మాసేవలు గుర్తిస్తారా?..

### మేము ప్రభుత్వంలో భాగమేనా?..

**కదా!..? వరరామచంద్రాపురం, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** కరోనా విపత్కర పరిస్థితుల్లో, ప్రాణాలు పన్నంగాపెట్టి సేవలందించాం ఐదవ రోజు మౌనదీక్షతోనైనా మాపై ప్రభుత్వానికి కనికరలేదా? ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు వైద్య ఆరోగ్య ఉద్యోగులుజే. ఏ.సీ,పిలుపు మేరకు నిరసనలో భాగంగా ఐదవ రోజున మౌన దీక్ష చేపట్టం జరిగింది. గత నెల రోజుల ముందు నుండి ప్రభుత్వం, దృష్టికి మా సమస్యలు తీసుకొని వెళ్లినప్పటికీ,ఐదు దపాలుగా చర్చలుకు పిలిచారు. కానీ, ఆచర్చలు విఫలమైనందున ముకుమ్మడిగా విధులు బహిష్కరించి మాయొక్క న్యాయమైనడిమాండ్లను ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా మరియు పబ్లిక్ తెలియజేయడం జరిగింది.

**మొదటి సమస్య!..**

మాయొక్క మొదటి డిమాండ్ రెగ్యుల రైజేషన్, రెగ్యులర్ చేయని పక్షంలో అప్పటి వరకు 100% గ్రాస్ శాలరీ ఇవ్వాలని కోరడమైనది. ఉద్యోగరీత్యా ఎవరైనా విధినిర్వహణలో మరణిస్తే ఆకుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేసీయా అందించాలని తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం మాయొక్క ఉద్యమం



శాంతియుత నిరసన ద్వారా తెలియజేస్తూ ధర్నా చేస్తున్నాము. మాన్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే, ఉద్యమం తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. మాయొక్క సేవలు కరోనాలాంటి విపత్కర సమయంలో ఎంతోమంది ప్రాణాలు తెగించి ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలు అందించారు.ఆసమయంలో మా యొక్కతోటి సిబ్బంది చాలామంది ప్రాణాలుత్యాగం చేశారు. కానీ, వారి కుటుంబాలకు ఎటువంటి భరోసా కానీ,ఆర్థిక న్యాయం కానీ ఆకుటుంబాలకు అందించలేదని తెలియ తెలియజేయడం జరిగింది.ఈ రోజు ఉన్నపరిస్థితులను బట్టి మాకు ఇచ్చేవేతనం ఏస్థాయిలో కూడా ఒక్కకుటుంబం జీవించ డానికి అసలు సరిపోదు.దీనినిదృష్టిలో పెట్టుకొని పాలిస్తున్న



ప్రభుత్వాలు ఒక్కసారిఅలోచించు కోవాలని జె.ఏ .సీ,డిమాండ్ చేసింది.ఈ రోజు కార్యక్రమానికి, యు.టి. ఎఫ్,టీచర్స్, సంఘీభావంతెలిపారు.ఇందులో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు,హెల్త్ పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీనామా చేయాలి: సీపీఎం డిమాండ్

**లక్ష్మీపురంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన**

**జ్ఞానేశ్ కుమార్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వినతి**

**ఎటపాక, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. అంతేకాకుండా ఆయనను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఎటపాక మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి. మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడటంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్న



జ్ఞానేశ్ కుమార్‌పై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సవలం రాము, పూనెం వెంకటరావు, స్థానిక నాయకులు ముత్తయ్య, ఇర్మయ్య, ఏలియా, రాము, కట్టం చిన్నక్క, కంగాల రావమ్మ, సవలం చిన్నక్కతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ గారూ!.. మాకు ఈ నరకం నుంచి.. విముక్తి కల్పించండి!..

## కుందులూరు, తెల్లవారి గూడెం, మొనకన పల్లి, పి.ఎం, పల్లి, పంచాయతీ ప్రజలు!..

**వరరామచంద్రాపురం, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మాకు ఈ నరకంగా మారిన రహదారి నిర్మాణం, పూర్తి చేసి మమ్ములను ఆదుకోవాలని, ప్రజలు కోరుతున్నారు. వివరాలు ఈవిధంగా పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, వరరామచంద్రాపురం మండలం పెద్ద మట్ట పల్లి, కుందులూరు పంచాయితీల మీదుగా మండల కేంద్రం, వరరామచంద్రపురం, ఐ.టీ.డీ.ఏ, సబ్ డివిజన్ చింతూరు కు వెళ్లే రహదారి, సుమారు ఐదేళ్ళ క్రితం ,రోడ్డు శాంక్షన్ అయిందని చెప్పి మంచిగాఉన్న రోడ్డును 5 సంవత్సరాల క్రితం తవ్వేసి వదిలేయడం జరిగిందని గ్రామస్తులు, ప్రజలు వాపోయారు. ఎన్నో వినతులు, పోరాటాలు చేసిన ఫలితం లభించలేదు. ఈ రోడ్డు దుస్థితివలన అంబులెన్సు గాని, ఆటోలు కూడా తిరగని



పరిస్థితి, ఏర్పడింది. వృద్ధులు, గర్భిణీలు, పిల్లలతో అవస్థలు పడుతున్న వైనం. దయచేసి త్వరగా మాకు రోడ్డువేసి ఈబాధలనుండి విముక్తి కల్పించవలసిందిగా ప్రజలంతా కోరుతున్నాము. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారూ, మాప్రాంత ప్రజల కష్టాలనుచూసి ఈరహదారి సమస్యను అత్యవసరంగా పరిష్కరించి, సంవత్సరాలుగా రోడ్డుకోసం



ఎదురుచూస్తున్న ప్రజలకు విముక్తి కల్పించాలని ప్రజలంతా విజ్ఞప్తి చేస్తున్నారు. మామోర ఆలకించండి...

## సిబ్బంది సంక్షేమానికి ఎస్పీ భరోసా

**వినతుల స్వీకరణ. సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**



**బాపట్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**విధి నిర్వహణలో ప్రజల సమస్యలను పరిష్కరించే పోలీసు సిబ్బంది తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలన్న ప్రశ్నకు కార్యాచరణ ద్వారా సమాధానం చూపుతోంది జిల్లా పోలీస్ శాఖ. సిబ్బంది వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ శనివారం పోలీస్ సహచార్ ఓపెన్ హౌస్ నిర్వహించారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన హోంగార్డులు, పోలీస్ సిబ్బంది తమ సమస్యలపై ఎస్పీకి వినతులు అందజేశారు. ఒక్కొక్కరి నుంచి వివరాలు తెలుసుకున్న ఎస్పీ, వినతులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. సిబ్బంది తమ ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రతి నెల రెండో శనివారం పోలీస్ సహచార్ ఓపెన్ హౌస్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. దీంతోపాటు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఎస్పీ సంపర్క్ కార్యక్రమం ద్వారా ఫోన్‌లోనూ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, సీసీ హరికృష్ణ, డీపీఓ సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలి

### రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి. సుబ్బరాయుడు డిమాండ్




**బేతంచెర్ల:అక్టోబర్10(ప్రజా జ్యోతి)**మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామ రైతు సంఘం కమిటీ ఆధ్వర్యంలో శనివారం రైతు సంఘం సీనియర్ నాయకులు నీలి వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి. సుబ్బరాయుడు మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పేరుతో దేశవ్యాప్తంగా 13.8 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ సుమారు 46 లక్షలకు పైగా ఓట్లను తొలగించారని పేర్కొన్నారు.ఓటు హక్కును హరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల విశ్వసనీయతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాల నుంచి తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రైతులంతా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నబిరసుల్, పాపయ్య, పుల్లయ్య, శివనారాయణ, తిరుమలయ్య, మద్దయ్య, రాముడు, నడిపి ఖాసీం, బండి దేవుడు, మౌలాలి, బాల గయ్యన్న తదితర రైతులు పాల్గొన్నారు.

## భారీగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు





**ఆలూరు, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** రిపోర్టర్ వీరేష్ జైలు నుంచి విడుదలైన ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షికి ఆలూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. తమ నాయకుడికి స్వాగతం పలికేందుకు వందలాది మంది తరలిరావడంతో ఆలూరులో సందడి వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే రాకతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే విరూపాక్షికి పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయనను కలిసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో అక్కడ సందడి నెలకొంది. చాలాకాలం తర్వాత తమ నాయకుడు తిరిగి రావడంతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు స్వాగతం పలికేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆలూరు ప్రధాన ప్రాంతాల్లో సందడి కనిపించింది.జైలు నుంచి విడుదలైన ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన ఘటన ఆలూరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంతో వైఎస్సార్‌సీపీ శ్రేణుల్లో ఉత్సాహభరిత వాతావరణం కనిపించింది.

## బీసీ రిజర్వేషన్లు పై హైకోర్టు టు సుప్రీం"చంద్ర "నాటకంకు చెంపపెట్టు:బీసీ సెల్ అధ్యక్షులు పెద్దనేని రంగానాయకులు

**గుంతకల్లు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** బీసీ రిజర్వేషన్లు పై హైకోర్టు టు సుప్రీం"చంద్రబాబు "నాటకంకు చెంపపెట్టు చేసిందని గుంతకల్లు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు పెద్దనేని రంగానాయకులు అన్నారు. శనివారం గుంతకల్లు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పెద్దినేని రంగనాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనలు 'గత సుప్రీం కోర్టు తీర్పులు ' వెన్నుపోటు 'బాబుకు అన్ని తెలిసినా బిసి ఓట్లను బుట్టలో వేసేందుకు పబ్లిసిటీ స్టంట్ డ్రామాతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయగా క్షమించరాని నేరం దీంతో ఏపీ స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పేరుతో చంద్రబాబు పొలిటికల్ గేమ్ దేశ సర్వన్నత న్యాయ స్థానం తీర్పుతో బట్టబయ లైది. బాబు మీకు బీసీలపై అంతే ప్రేమ ఉంటే మీరు రెండు రోజుల ఢిల్లీ పర్యటన లో ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిష్యతో భేటీ అయ్యారు కదా అప్పుడైనా బిసి రిజర్వేషన్ పై వారి ఇద్దరుకు ఒక వినతి పత్రాన్ని ఇచ్చి వారి ద్వారా కేంద్రాన్ని ఒప్పించి షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చేలా మీరు కృషి చేసి ఉంటే బీసీ సంఘాలు అర్సించేవి కానీ అవేమి



లేకుండా కోర్టు తీర్పు ల బూచితో బీసీల ఓట్లను మీ వలలో వేసుకునే మీ నాటకం మీ బూటకం మీ ప్రయత్నం ప్రజల ముందు మరో సారి బట్టబయలై మా బీసీలకు మరో మీ వెన్నుపోటు ఇది ఇక స్థానిక సంస్థ ఎన్నికల్లోబి ద్వారానే మీ డ్రామాకు తెరదించు తాం బాబు జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పి రాము, నియోజవర్గం, పంచాయతీ రాజ్ అధ్యక్షులు తిక్క స్వామి, బీసీ సెల్ మండల అధ్యక్షులు అశోక్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు రంగస్వామి, బీసి సెల్ ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, శాంతి నాయుడు, నాగేష్, ఏ.వెంకటేష్, బి.రమేష్, నాగరాజ్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలువ నీటిపై కలెక్టర్ ఆరా మోటర్ల తొలగింపునకు ఆదేశం



**కంకటపాలెంలో ఈ-క్రాప్ పరిశీలన. రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచన**

**బాపట్ల అక్టోబరు 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కాలువ నీటిని అక్రమంగా మళ్లించకుండా చివరి ఆయకట్టు రైతులకూ సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. వర్షపాతం తక్కువగా ఉన్న పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. శనివారం కంకటపాలెం గ్రామంలో ఈ.క్రాప్ పంట నమోదును క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, కాలువల నుంచి మోటార్లతో నీటిని తోడుకుంటున్న విషయంపై ఆరా తీశారు.కంకటపాలెం, చెరువు జమ్ములపాలెం మార్గంలోని నల్లమోతు శాంతకుమారికి చెందిన 70 సెంట్ల వరి పొలాన్ని కలెక్టర్ సందర్శించారు. పంట సాగు వివరాలతో పాటు పొలం సరిహద్దులను రైతును అడిగి తెలుసుకున్నారు. గ్రామ మ్యాప్ ఆధారంగా హద్దులను పరిశీలించారు. కాలువల నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడుకోవడం వల్ల చివరి భూములకు నీరు చేరడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంటూ, మోటర్లను తొలగించాలని ఆదేశించారు. ఈ విషయంలో అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే పర్యటనలో కంకటపాలెం నుంచి చెరువు జమ్ములపాలెం వెళ్లే మార్గానికి రహదారి నిర్మించాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన, రహదారి నిర్మాణానికి అంచనాలు రూపొందించి వీబీ,జీ రామ్ జీ పథకం కింద ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీడీవో బాబురావును ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో హరికుమార్, తహసీల్దార్ సలీమా, మండల వ్యవసాయ అధికారి శారద, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ ఇల్లు దగ్ధం





**గుంతకల్లు అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో నివాసముంటున్న కే. అంజనమ్మ అనే మహిళ ఇల్లు శనివారం షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి చేశారు. అంజనమ్మ తెలిపిన వివరాల మేరకు అంజనమ్మకు ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారు. కొన్ని సంవత్సరాల క్రితం భర్త చనిపోవడంతో అంజనమ్మ ఇళ్లల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, శనివారం ఇంట్లో ఫ్రిడ్జ్ కు అమర్చిన స్విచ్ బోర్డు వైరులో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు రేగాయి. ఈ విషయాన్ని స్థానికులు గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చి, మంటలు అదుపు చేశారు. ఈ ఘటనలో బీరువాలోని దుస్తులు, బీరువా, లక్ష రూపాయలు నగదు, టీవీ, తదితర గృహోపకరణాలు దగ్ధమ య్యాయి. బాధితురాలు అంజనమ్మ తెలిపారు.

## పామిడి నూతన సీఐ బి. మనోహర్‌కు జనసేన, టీడీపీ నాయకుల సత్కారం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి. మనోహర్ ను శనివారం స్థానిక తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ 14వ వార్డు యువ నాయకుడు మన్సూర్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలీతో పాటు వసీం పిట్టి, ఖజా, షేక్షావాలి, దాదు తదితరులు పాల్గొన్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు నూతన సీఐకి పూర్తి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.

## పూర్తిస్థాయిలో విద్యుత్ వెలుగులకి నోచుకోలేని మండల కేంద్రం.



**ప్రజా జ్యోతి,సరుబుజ్జిలి అక్టోబర్ 10.** మండల కేంద్రంలో పూర్తిస్థాయిలో రోడ్లు విస్తరణ జరిగి నప్పటికీ విద్యుత్ వెలుగులు పూర్తిస్థాయిలో నోచుకుపోవడంతో స్థానికులు విమర్శలు సతవిధాలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారుల లోపమా లేక పంచాయతీ కార్యదర్శి శాపమా దాని ఫలితంగా పూర్తిస్థాయిలో విద్యుత్ వెలుగులు లేకపోవడంతో పాటు ఎక్కడ చూసినా ప్రధాన రహదారిపై చెత్తకుప్పల తో విలయతాండం ఆడుతున్నాయి. పారిశుద్ధ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నప్పటికీ మండల కేంద్రంలో మాత్రం పనులు నీళు సిబ్బంది ఫుల్ అన్న తీరుకు ఇక్కడ పరిస్థితి ఆ విధంగా ఉంది అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం గూర్చి పూర్తిస్థాయిలో అందజేయటానికి కృషి చేస్తున్నప్పటికీ ఇక్కడ సిబ్బంది దానిపై పూర్తిస్థాయిలో దృష్టి సారించక తత్ సంబంధ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మండల కేంద్రానికి శాపంగా మారింది.

## అరకు నియోజకవర్గ ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగామురళినియమకం.



**అనంతగిరి మండలం. అక్టోబర్ 10. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంత గిరి మండల జన సేన పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చిట్టెం మురళిని అరకు నియోజక వర్గం జనసేన పార్టీ నుండి నియోజకవర్గ స్థానిక సంస్థ ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడుగా రాష్ట్ర పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియమించారు. పార్టీ స్థాపన నుండి మురళి పార్టీకి ఎనలేని సేవలు అందించారు సేవలను గుర్తింపుగా కమిటీ సభ్యుడుగా అవకాశం దక్కింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మురళి మాట్లాడు తూ తనపై ఎంతో నమ్మకముతో బాధ్యత లు అప్పగించిన అధినేత పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేస్తానని రానున్న రోజుల్లో అరకు నియోజకవర్గం కేంద్రంలో పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అధ్యక్షుడు అన్నారు.

# మా సేవలకు గుర్తింపు ఏదీ.ఆకులు తింటూ కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

**డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి. ఉద్యోగులకు ఎల్ఐసీ ఉద్యోగుల ఫెడరేషన్ సంఘీభావం**

**బాపట్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) కార్యాలయం ఎదుట కాంట్రాక్టు ఉద్యోగులు వినూత్న నిరసన చేపట్టారు. ఐక్య జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో ఉద్యోగులు ఆకులు తింటూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలకంగా పనిచేస్తున్న తమ సేవలను ప్రభుత్వం గుర్తించాలని, ఆర్థిక భరోసాతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని నిరసనకారులు కోరారు. ప్రజలకు నిరంతరం వైద్య సేవలందిస్తున్న తమ కుటుంబాల భవిష్యత్తుపై ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాకు ఎల్ఐసీ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు కర్లపాలెం రవికిరణ్ హాజరై ప్రసంగించి ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు. బాపట్ల జిల్లా ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ సభ్యుడు కూరపాటి సత్యంరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాలోని



పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా వైద్యశాలలకు చెందిన స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్లు, రేడియోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## లింగంపర్తి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ముద్రగడ గిరిబాబు



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామం ప్రజా జ్యోతి విలేఖరి బి ఎస్ వి ప్రసాద్** ఏలేశ్వరం మండలం, లింగంపర్తిగ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఇటీవల మరణించిన కుటుంబాలు మరియు వికలాంగులు ఉన్న కుటుంబాలను నేరుగా కలిసి పరామర్శించారు. వారి సమస్యలను సానుభూతితో అడిగి తెలుసుకుని, వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా... లింగంపర్తి గ్రామ వైయస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో, సుమారు10 కుటుంబాలకు ముద్రగడ గిరిబాబు గారి చేతుల మీదుగా బియ్యం బస్తాలను పంపిణీ చేసి, తమ ఉదారతను చాటుకున్నారు. కష్టకాలంలో పార్టీ ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బాపట్ల డీపీఓగా నగేష్‌కుమారి బాధ్యతలు



**బాపట్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పంచాయతీ శాఖకు కొత్త అధికారి వచ్చారు. జిల్లా పంచాయతీ అధికారిగా టి. నగేష్‌కుమారి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈ బాధ్యతలు నిర్వహించిన కె.ఎల్. ప్రభాకర్ పదోన్నతిపై బదిలీ కావడంతో ఆయన స్థానంలో నగేష్‌కుమారిని నియమించారు. ఆమె గతంలో కావలి డివిజనల్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వర్తించారు.నూతన అధికారిని జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బందితో పాటు బాపట్ల, చీరాల డిప్యూటీ ఎంపీడీవోలు కలిసి అభినందించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కిడ్నీ మార్పిడి చేయించుకున్న యువకునికి పౌండేషన్ ఆర్థిక సహాయం.



**పోడూరు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 10.** ఆచంట లోని జై భీమ్ యువసేన ఫౌండేషన్ ప్రతి నెలా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆచంట మండలం కొడమంచిలి శివారు బీపీ చెరువుకు చెందిన కిడ్నీ మార్పిడి చేయించుకున్న వర్ధనపు గాంధీ (27)కి మొత్తం 176మంది సభ్యులు అందించిన రూ. 32000/- విరాళాలను ఆర్థిక సహాయం ఫౌండేషన్ తరపున అందజేశారు.వర్ధనపు గాంధీ చిన్న వయసులోనే రెండు కిడ్నీలు దెబ్బతినడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. కుమారుడి పరిస్థితిని చూసి చలించిపోయిన తండ్రి సాయిబాబా తన కిడ్నీని దానం చేశారు. ఈ జూన్ 30న విశాఖపట్నంలోని ఎంజీఎం ఆసుపత్రిలో గాంధీకి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. ఆపరేషన్ అనంతరం గాంధీ విశ్రాంతి తీసుకుంటుండగా, కుమారుడి కోసం కిడ్నీ దానం చేసిన తండ్రి సాయిబాబా విశ్రాంతిలో ఉండటంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలిపి సహాయం చేయాలని జై భీమ్ యువసేన ఫౌండేషన్‌ను కోరారు. దీనికి స్పందించిన ఫౌండేషన్ సభ్యులు తమ వంతు సహకారాన్ని అందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ, సభ్యులు తమ కష్టార్జితం నుంచి అందిస్తున్న విరాళాలతో ప్రతి నెలా ఒక మంచి సామాజిక సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ వెంకట్, వైస్ సెక్రటరీ నవీన్, మైలే సునీల్ కుమార్, నవీన్ బాబు,చిల్లె నాని, స్టీవెన్ ,సరిళ్ల పృధ్వీ శ్రీను, పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పేరుతో ఓట్ల తొలగింపుపై ప్రజా సంఘాల ఆగ్రహం

## ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

**బేతంచెర్ల: అక్టోబర్10(ప్రజా జ్యోతి)** స్థానిక పాత బస్టాండ్ ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరుతో దేశవ్యాప్తంగా కోట్లాది ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తూ సీపీఐ, వైఎస్సార్‌సీపీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏపీ రైతు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఓటర్ల తొలగింపుకు బాధ్యత వహిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ పెద్ద సంఖ్యలో ఓటర్ల పేర్లను తొలగించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కును కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులంతా ఐక్యంగా




పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ యన్న, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, షాలీబేగ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఉదయ్ కుమార్ యన్న, ఏఐవైఎఫ్ నాయకులు భాస్కర్, మధు, ఏపీ రైతు సంఘం నాయకుడు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జైలు నుంచి విడుదలైన మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డికి ఘన స్వాగతం



**చిప్పగిరి, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** రిపోర్టర్ వీరేష్ ఆదోని జైలు నుంచి ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షితో పాటు అరెస్టయిన చిప్పగిరి మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి శనివారం విడుదలయ్యారు. ఆయన విడుదల వార్తతో చిప్పగిరిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. జైలు నుంచి విడుదలై వచ్చిన సురేష్ రెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికి, పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు సురేష్ రెడ్డిని ఆప్యాయంగా కలిసి పరామర్శించారు. ఆయన విడుదల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సంఘీభావం తెలిపారు. తమ నాయకుడికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. చాలాకాలం తర్వాత ఆయనను కలుసుకున్న అభిమానులు ఉత్సాహంగా స్వాగతం పలకడంతో అక్కడ సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, చెరువు మహానంది, రోషప్ప, సుధా, వినోద్, గోవింద్ రెడ్డి, అప్పన్న, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు. సురేష్ రెడ్డి విడుదల సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ మద్దతును తెలియజేశారు.

# వార్డుల విభజనపై పారదర్శకత పాటించాలి

**బాపట్ల ఇన్‌చార్జి కమిషనర్‌కు వైఎస్సార్‌సీపీ నాయకుల వినతి**

**బాపట్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మున్సిపాలిటీలో చేపడుతున్న వార్డుల విభజన, సరిహద్దుల నిర్ణయ ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. వార్డుల విభజనలో గందరగోళానికి తావులేకుండా పారదర్శక విధానాన్ని అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆదేశాల మేరకు బాపట్ల వైఎస్సార్‌సీపీ నాయకులు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. వార్డుల విభజన, సరిహద్దుల ఖరారుకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.వార్డుల సరిహద్దుల నిర్ణయంలో ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయాలని, ఏ ప్రాతిపదికన విభజన చేపడుతున్నారో



స్పష్టంగా వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అభిప్రాయాలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.వార్డుల విభజన విషయంలో ప్రజలకు స్పష్టత కల్పించి, భవిష్యత్తులో ఎలాంటి అపోహలు, వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అధికారులను కోరారు.

## బీసీల రాజకీయ ప్రాతినిధ్యానికి 34 శాతం సీట్లపై టీడీపీ దృష్టి



**బాపట్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం సీట్లు కేటాయించాలన్న పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని బాపట్ల టీడీపీ బీసీ నాయకులు తెలిపారు. బాపట్ల పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక సాధికారతపై చర్చించారు.టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలకు ప్రాధాన్యం కల్పిస్తూ వస్తోందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించేందుకు పార్టీ కృషి చేస్తుందని అన్నారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు బాపట్ల నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి బీసీలను సమీకరించి, విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థలు, చట్టసభల్లో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించడంపై సమావేశంలో నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సముద్రతీరాల్లో పోలీసుల నిఘా. పర్యాటకుల భద్రతకు ప్రత్యేక చర్యలు

**డ్రోన్లు, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ. ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లొద్దు ఎస్పీ ఉమామహేశ్వర్**

బాపట్ల అక్టోబరు 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) దసరా సెలవుల నేపథ్యంలో సూర్యలంక, వాడరేవు, రామాపురం సముద్రతీరాలకు పర్యాటకుల తాకిడి పెరిగే అవకాశం ఉండటంతో బాపట్ల జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. సందర్శకుల భద్రత కోసం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సముద్రతీరాల్లో నిరంతర నిఘా ఉంచుతున్నట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో పర్యాటకులు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాలతో పాటు తెలంగాణ నుంచి కూడా పర్యాటకులు బాపట్ల తీర ప్రాంతాలకు వస్తున్న నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. డ్రోన్లు, సీసీ కెమెరాలతో పర్యాటకుల కదలికలను పర్యవేక్షిస్తున్నారు. ఏటీవీలతో పోలీస్ సిబ్బంది తీర ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తుండగా, పబ్లిక్ అడ్రస్ వ్యవస్థ ద్వారా సందర్శకులకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సముద్రంలో ప్రమాదకరమైన లోతు ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక జెండాలు ఏర్పాటు చేసి, బోట్లతోనూ నిఘా కొనసాగిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యలు చేపట్టేందుకు లైఫ్ బాయ్‌లు, లైఫ్ జాకెట్లతో సిబ్బందిని అందుబాటులో ఉంచారు.పర్యాటకులు హెచ్చరిక జెండాలను దాటి సముద్రంలోకి వెళ్లరాదని ఎస్పీ స్పష్టం చేశారు. మద్యం సేవించి సముద్రంలో దిగడం, ప్రమాదకరమైన సాహసాలకు పాల్పడటం ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తాయని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇతరులకు



ముఖ్యంగా మహిళలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలని సూచించారు.తీర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బాపట్ల, చీరాల సబ్ డివిజన్ల పోలీస్ అధికారులు, సంబంధిత స్టేషన్ అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మెరైన్, ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పోలీసుల హెచ్చరికలను నిర్లక్ష్యం చేయకుండా సహకరిస్తే పర్యాటకాన్ని సురక్షితంగా ఆస్వాదించవచ్చని ఎస్పీ తెలిపారు.

## బాపట్ల జెడ్పీ సీఈఓగా విజయలక్ష్మి నియామకం

**బాపట్ల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి ముఖ్య కార్యనిర్వహణాధికారిగా (సీఈఓ) బాపట్ల డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీఓ) సీహెచ్ విజయలక్ష్మి నియమితులయ్యారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి సీఈఓ నియామకంతో పరిపాలనా కార్యకలాపాల నిర్వహణకు మార్గం సుగమమైంది. విజయలక్ష్మికి ఈ బాధ్యతలు అప్పగించడంతో జిల్లా పరిషత్ పరిధిలోని అభివృద్ధి, పరిపాలనా వ్యవహారాల నిర్వహణలో ఆమె కీలక పాత్ర పోషించనున్నారు.



# హిమశ్రీ అనుమానాస్పద మృతిపై అన్ని కోణాల్లో విచారణ

- అసోం సీఎం ఆదేశాలతో ప్రత్యేక బృందాల ఏర్పాటు
- సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి తో కలిసి పరిశీలించిన ఐ.జీ
- ప్రతి ప్రయాణికుడినీ విచారిస్తాం : ఐజీ జీ.వి. శివప్రసాద్





**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** అసోం రాష్ట్రం గౌహతికి చెందిన యువతి బోరో హిమశ్రీ అనుమానాస్పద మృతి ఘటనపై వస్తున్న ఆరోపణల వెనుక వాస్తవాలను వెలికితీసేందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు అసోం రాష్ట్ర ఐజీ జీ.వి. శివప్రసాద్ వెల్లడించారు. అసోం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మ ఆదేశాల మేరకు కేసు విచారణను వేగవంతం చేసినట్లు తెలిపారు.ఇందులో భాగంగా మండలంలోని పెనుబర్తి గ్రామ సమీపంలో రైల్వే పట్టాల వద్ద హిమశ్రీ మృతదేహం లభించిన ప్రాంతాన్ని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. హిమశ్రీ మృతి ఘటనపై వస్తున్న అనుమానాలు, ఆరోపణలపై నిజానిజాలను నిర్ధారించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అసోం ముఖ్యమంత్రి లేఖ రాసినట్లు ఐజీ తెలిపారు.స్థానిక ఎస్పీ సహకారంతో అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఘటనకు దారితీసిన పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాల సాయంతో విచారణ చేపడుతున్నట్లు వివరించారు.హిమశ్రీ విశాఖపట్నంలో రైలు ఎక్కినప్పటి నుంచి ఘటన జరిగిన సమయం వరకు ఆమె ప్రయాణించిన రైలులోని ప్రయాణికుల వివరాలను సేకరించి నట్లు శివప్రసాద్ తెలిపారు.రిజర్వేషన్ చేసుకున్నవారితోపాటు సంబంధిత బోగీలో ప్రయాణించిన ఇతరుల వివరాలను కూడా గుర్తించి ఒక్కొక్కరినీ విచారిస్తున్నామన్నారు. అవసరమైతే వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రయాణికులనైనా విచారణ పరిధిలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. కేసుకు సంబంధించి ఎవరినీ వదిలిపెట్టకుండా అందరి వాంగ్మూలాలను పరిశీలిస్తామని చెప్పారు. ప్రాథమికంగా ఇంతవరకు ఈ సంఘటన ప్రమాదం గానే విచారణలో వెల్లడైందన్నారు. అయితే ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఘటనకు సంబంధించిన ఆధారాల కోసం పలు ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నామని, రైలులో చిత్రీకరించినట్లు భావిస్తున్న కొద్దిపాటి మొబైల్ వీడియోలను సైతం విశ్లేషిస్తున్నామని చెప్పారు.కేసు పురోగతిని పర్యవేక్షించేందుకు సీనియర్ అధికారిని నియమించినట్లు వెల్లడించారు. ఐ.జీ తో పాటు డీఎస్పీ ధనుంజయ్ నాయుడు సి. ఐ ఇమాన్యువల్ రాజు శ్రీకాకుళం రూరల్ సి. ఐ పైడినాయుడు ,జి. ఆర్.పి.ఎఫ్ సిబ్బంది ఉన్నారు.

## కనకదాసు విగ్రహం ఏర్పాటుకు ఎమ్మెల్యే అమిలినేని రూ.80 వేల రూపాయలు విరాళం

### రాంపురం కురుబ సోదరులకు స్వంత నిధుల నుంచి ఆర్థిక సహాయం



**కంబదూరు అక్టోబర్ :10(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు:** మండల పరిధిలోని రాంపురం గ్రామంలో భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రూ.80 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. శనివారం గ్రామ నాయకుల సమక్షంలో కురుబ సోదరులకు తన సొంత నిధుల నుంచి ఈ మొత్తాన్ని విరాళంగా అందజేశారు.భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందించడంతో కురుబ కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు కురుబ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

## కనకదాసు విగ్రహం ఏర్పాటుకు మాజీ ఎంపీ తలారి రంగయ్య రూ.30 వేల రూపాయలు విరాళం






**కంబదూరు అక్టోబర్: 10(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,కంబదూరు:** మండల పరిధిలోని రాంపురం గ్రామంలో భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటు కోసం మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య తన వంతు సహాయంగా రూ.30 వేల రూపాయలు విరాళాన్ని అందించారు. శనివారం గ్రామ నాయకుల సమక్షంలో కురుబ కులస్తులకు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించడంపై కురుబ కుల సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ తలారి రంగయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి
- మండలంలో వైకాపా జెండా ఎగురవేయడమే లక్ష్యం కావాలి
- వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పిలుపు
- మాజీ ఎంపీటీసీ , మాజీ సర్పంచులకు ఘన సత్కారం





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆమదాలవలస నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం పొందూరు మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ, రానున్న స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని సూచించారు. మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసే లక్ష్యంతో ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తూ, స్థానిక ఎన్నికల్లో విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ఎన్నికల సన్నద్ధతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని గత వైసిపి ప్రభుత్వానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికలకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.అనంతరం వైసీపీకి చెందిన మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులను చింతాడ రవికుమార్ పార్టీ శ్రేణులతో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి గోపాలకృష్ణ , వైకాపా జిల్లా అధికార ప్రతినిధి చింతాడ సత్యప్రసాద్ ,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి బాడాన వెంకట కృష్ణ వండాన వెంకట్రావు ,సూర ఆనంద్ , గంట్యాడ రమేష్ , బొత్స రమణ గాడు నాగరాజు కొంచాడ గిరిబాబు గుడ్ల మోహన్ అనకాపల్లి గోవింద్ ,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి




**ఇండియా కూటమి డిమాండ్.. బద్వేల్‌లో నిరసన**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, తొలగించిన ఓట్లన్నింటినీ పునరుద్ధరించాలని ఇండియా కూటమి నాయకులు డిమాండ్ చేశారు. బద్వేల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ పట్టణ కార్యదర్శి బాలు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి. చాంద్ భాష, సీపీఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా సమితి సభ్యులు జకరయ్య, కాంగ్రెస్ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు అంబవరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలోని ఫారం-6 నిబంధనలను రద్దు చేయాలని, ఎస్ఐఆర్‌కు బదులుగా ఎస్ఎస్ఆర్ నిర్వహించాలని కోరారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను సవరించిన 2023 చట్టాన్ని రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా ఓటర్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మహిళా ఓటర్ల పేర్లు కూడా పెద్ద సంఖ్యలో తొలగించారని ఆరోపిస్తూ, జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, కాంగ్రెస్ నాయకులతో పాటు దళిత సంఘాల ఐక్యవేదిక, ఎంఆర్పీఎస్ ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంచి కామాక్షి ఆలయంలో ఘనంగా ప్రారంభంకానున్న 40 వ నవరాత్రి మహోత్సవాలు




**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి ఆలయంలో 40 వ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభంకానున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ తెలిపారు.11 వ తేదీ ఆదివారం నుండి 21 వ తేదీ బుధవారం వరకు ఈ మహోత్సవాలు జరగనున్నాయన్నారు. మొదటిరోజు దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ ,కలశ స్థాపన ప్రాణ ప్రతిష్ఠ శ్రీ చక్రార్చన గాయత్రి రాజరాజేశ్వరీ కలశ స్థాపన అఖండ దీపారాధన ప్రతీరోజు ఉదయం ,సాయంత్రం దుర్గాలలిత రాజరాజేశ్వరీ సహస్రనామ పూజలు అర్చనలు ,మహన్యాస పూర్వక రుద్రాభిషేకం హోమం స్వస్తీవచనం నిర్వహించబడినని తెలిపారు. వీటితోపాటు 16 వ తేదీ శుక్రవారం నాడు సరస్వతీ దేవి రోజున పంచలోహ 108 శ్రీ చక్రాల సామూహిక కుంకుమార్చన పూజా కార్యక్రమం జరపబడునని పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## అమ్మా దుర్గమ్మ... కొలువుదీరమ్మ!

**శరన్నవరాత్రి వేడుకలకు ముస్తాబైన ఆలయాలు**

**ఆకర్షణీయంగా ముఖద్వారాలు, విద్యుద్దీపాలంకరణలు**

**మండలవ్యాప్తంగా ఘనంగా ఏర్పాట్లు**



**ఎటపాక, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి):** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల వేళ ఎటపాక మండలవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. 'అమ్మా దుర్గమ్మ... కొలువుదీరమ్మ' అంటూ భక్తులు జగన్మాతను కొలిచేందుకు ఆలయాలు సర్వాంగ సుందరంగా సిద్ధమయ్యాయి. దసరా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలో 'జై మాత యూత్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల కోసం ఆలయాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దారు. ఆలయ ముఖద్వారాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దడంతో పాటు, రంగురంగుల విద్యుద్దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఈ ఆలయం ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అలాగే మండల పరిధిలోని గన్నవరం, నందిగామ, గుండాల కాలనీ తదితర గ్రామాల్లో సైతం భక్తులు పెద్ద ఎత్తున ఉత్సవ మండపాలను ఏర్పాటు చేశారు. అమ్మవారికి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించేందుకు కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. దీంతో గ్రామాలన్నీ దుర్గా నామస్మరణతో భక్తిపారవశ్యంలో మునిగితేలుతున్నాయి.

## వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 25వ రోజు రిలే నిరాహార దీక్ష.



**ఆలమూరు అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):**గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏల) న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆలమూరు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్ డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రమైన ఆలమూరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ధర్నా చౌక్‌లో శనివారం 25వ రోజు రిలే నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్సాక్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న తరహాలో వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని, విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన వీఆర్ఏల కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకం కల్పించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని వీఆర్ఏలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్, కార్యదర్శి కంతేటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి ఏసు, సలహాదారుడు గూనపల్లి నాగేశ్వరరావు, కోశాధికారి కుందేటి శ్రీను, సంఘ సభ్యులు యార్లగడ్డ జీవరత్నం, ఏడిద వెంకటాద్రి, బూరిగ మంగా లక్ష్మి, చోడవరపు రామలక్ష్మి, కోట లక్ష్మి, షేక్ బషీర్ బీబీతో పాటు పలువురు మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యానికి తగిన నిద్ర, తగిన ఆహారం తీసుకోవాలి.

**పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా ఎస్ శ్రీ వాసవి**



**పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. అక్టోబర్ 10.** మానసిక ఆరోగ్యానికి తగినంత నిద్ర ఉండాలని తగిన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని నచ్చిన పనులు చేయాలని పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా ఎస్ శ్రీ వాసవి అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు లో పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా ఎస్ శ్రీ వాసవి మాట్లాడుతూ కొన్ని సార్లు జీవితం లో ఒత్తిడి ఆందోళన బాధ లేదా బారం గా అనిపించడం సహజం అని ఆ సమయంలో నమ్మకమైన స్నేహితులు కుటుంబ సభ్యులు లేదా కౌన్సిలర్ తో మనసు లో విషయాలు పంచుకుంటే మానసిక వత్తిడి నుంచి అధిగమించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె బి కె ఎస్ రమేష్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి జె సత్యనారాయణ, పి హెచ్ ఎన్ ఎస్ మీరమ్మ ఆరోగ్య పర్యవేక్షకులు పద్మ కుమారి పి సుధా రాణి సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల సేవలు కావాలి హక్కులు అడిగితే నిరాకరించడం ఎందుకు?

**ఉద్యోగ భద్రత కల్పించాలి -- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**

**సమ్మె చేస్తున్న ఉద్యోగులను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలి**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**మదనపల్లి అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. శనివారం ఐదో రోజు కొనసాగుతున్న వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖల్లో సంవత్సరాల తరబడి పనిచేస్తూ ప్రజలకు వైద్య సేవలందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సేవలు ప్రభుత్వానికి అవసరమే అయినప్పుడు, వారు తమ న్యాయమైన హక్కులు అడిగితే నిరాకరించడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత కాదా? సమాన పనికి సమాన వేతనం అడగడం న్యాయం కాదా? అని నిలదీశారు. ప్రభుత్వ శాఖల్లో శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు తక్కువ వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. సంవత్సరాల తరబడి సేవలందిస్తున్న ఉద్యోగుల కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. కాంట్రాక్టు వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారికి సమాన పనికి సమాన వేతనం కల్పించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, క్రమబద్ధీకరణపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదు రోజులుగా ఉద్యోగులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు జరపకపోవడం బాధాకరమని సాంబశివ అన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమ్మె చేస్తున్న ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి భయభ్రాంతులకు గురిచేయడం సరైన విధానం కాదన్నారు. ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలకు పరిష్కారం చూపకుండా నోటీసులు జారీ చేయడం వల్ల ఉద్యోగుల్లో ఆందోళన మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. షోకాజ్ నోటీసులను తక్షణమే ఉపసంహరించుకుని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కాంట్రాక్టు ఉద్యోగ సంఘాలను చర్చలకు ఆహ్వానించి, ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, క్రమబద్ధీకరణ తదితర సమస్యలను పరిష్కరించాలని సాంబశివ డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం అండగా ఉంటుందని, ఉద్యోగులు ఐక్యంగా ఉండి ప్రజాస్వామ్య పద్ధతిలో తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# ఉద్రిక్తంగా చలో లోక్‌భవన్

**ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు మా పోరాటం ఆగదు**

**ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరిమడుగు కిరణ్ కుమార్, కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్**





**విజయవాడ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల నుంచి కోట్లాది ఓట్లు తొలగించారనే ఆరోపణలపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, జాతీయ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్‌తో వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో లోక్‌భవన్ కార్యక్రమం విజయవాడలో ఉద్రిక్తతకు దారితీసింది. నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన నాయకులను విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. అనంతరం వారిని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఏఐఎస్ఏ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన నాయకులు పాల్గొని ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను కాపాడాలని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరిమడుగు కిరణ్ కుమార్, కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలపై అనేక అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా ఎన్నికల కమిషన్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లు తొలగించారనే ఆరోపణలపై ఎన్నికల కమిషన్ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, అర్హులైన పౌరులు తమ ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితులు ఏర్పడితే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసం దెబ్బతింటుందని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఎన్నికల వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను కాపాడాలని, ఓటర్ల జాబితాల రూపకల్పనలో పూర్తి పారదర్శకత పాటించాలని, ఓటర్ల తొలగింపులకు సంబంధించిన వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాలు, రాజకీయ పార్టీలు ఓటర్ల జాబితాల అంశంపై ఆందోళనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి ఉద్యమాలను అణచివేయాలని చూస్తోందని వారు విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని, ప్రజల సమస్యలను ప్రశ్నించే నాయకులను అరెస్టు చేయడం ద్వారా ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద నాయకులను అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ప్రజల ఓటు హక్కు పరిరక్షణ కోసం శాంతియుతంగా నిరసన తెలిపేందుకు బయలుదేరిన నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించడమేనని విమర్శించారు. ఎన్నికల కమిషన్ తక్షణమే స్పందించి ఓటర్ల జాబితాలపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితాల్లో జరిగిన మార్పులపై సమగ్ర వివరాలను ప్రజలకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా ఎన్నికల కమిషన్ తన బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో పాటు ఓటు హక్కు పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు ప్రకటించారు. అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాస్వామ్య ఉద్యమాలను అణచివేయలేరని, విద్యార్థులు, యువజనులు, కార్మికులు, రైతులు, ప్రజాస్వామికవాదులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత సాధించడం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం తమ ప్రధాన లక్ష్యాలని వారు పేర్కొన్నారు. "దేశ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు మా పోరాటం ఆగదు. ప్రజల ఓటు హక్కును కాపాడే వరకు, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత సాధించే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది" అని ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి నగిరిమడుగు కిరణ్ కుమార్, కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ స్పష్టం చేశారు.

# విరాట్ హిందుస్థాన్ సంగం డిమాండ్

**: ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ ఆదాయంలో 2 శాతం ధర్మరక్షణకే కేటాయించాలి.**

**ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయ పరిధిలో అన్యమతస్థుల వ్యాపారాలపై నిషేధం విధించాలి**

**విరాట్ హిందు రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు అసిస్టెంట్ కమిషనర్ వాణి సూపరిండెంట్ వెంకటేష్ కు అందించిన డిమాండ్ పత్రం**

**కౌతాళం,అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** పవిత్ర హిందూ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన పరిధిలో ప్రభుత్వ జీవో నెంబర్ 747 ప్రకారం అన్య మతస్థులు ఎలాంటి వ్యాపారాలు నిర్వహించకూడదని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యలను సహించేది లేదని విరాట్ హిందుస్థాన్ సంగం స్పష్టం చేసింది. ఈ మేరకు సంస్థ ప్రతినిధులు ఆలయ పర్యవేక్షణ అధికారి, అసిస్టెంట్ కమిషనర్ వాణిగారికి మీడియా ముఖంగా ఒక డిమాండ్ పత్రాన్ని సమర్పించారు. "దేవాలయం బాగుంటే - దేశం బాగుంటుంది" అనే నినాదంతో ఆలయ సమగ్ర అభివృద్ధి, సనాతన ధర్మ పరిరక్షణకై పలు ప్రతిపాదనలను ఈ లేఖ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

జీవో 747 కఠిన అమలు: పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో మరియు దేవస్థాన పరిధిలో జీవో నెంబర్ 747ను కఠినంగా అమలు చేయాలి. అన్యమతస్థుల వ్యాపారాలను పూర్తిగా నిషేధించి, హిందూ భక్తుల మనోభావాలను కాపాడాలి. ఆలయ ఆదాయంలో 2% ధర్మరక్షణకే దేవస్థానానికి వచ్చే ఆదాయంలో కనీసం 2 శాతం నిధులను ధర్మ రక్షణ కార్యక్రమాలకు మాత్రమే ప్రత్యేకంగా కేటాయించి, వినియోగించాలి. భక్తుల సౌకర్యాలు ఀ ధార్మిక చైతన్యం క్షేత్రానికి వచ్చే భక్తులకు అన్ని రకాల కనీస వసతులు కల్పించడంతో పాటు, వారిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేలా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలి. ఆలయ భూముల స్వాధీనం కాలువ పక్కన ఉన్న ఆంజనేయ స్వామి ఆలయ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకుని, భక్తుల వాహనాల పార్కింగ్ సదుపాయం తో పాటు ఇతర ధార్మిక అవసరాలకు వినియోగించాలి. అర్చకుడి మృతిపై విచారణ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన అర్చకుడు పూజజ్ఞ స్వామి మృతిపై ఉన్నతాధికారులతో నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. గో ఆధారిత వ్యవసాయ తరగతులు ఆలయ గోశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి. రసాయన మందులు లేని ప్రకృతి (గో ఆధారిత) వ్యవసాయంపై స్థానిక రైతులకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలి. సేవా సంస్థలకు ప్రోత్సాహం ఉరుకుంద



గ్రామంలో నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్థానిక సేవా సంస్థలకు ఆలయ పక్షాన పూర్తి సహకారం అందించాలి. త్రైమాసిక ఆడిటింగ్ ఆలయంలో జరిగే ధార్మిక కార్యక్రమాలపై ప్రతి మూడు నెలలకు ఒకసారి భక్తుల సమక్షంలో పారదర్శకంగా ఆడిటింగ్ నిర్వహించాలి దేవాలయాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సనాతన ధర్మరక్షణ సేవలో భాగంగా అధికారులు ఈ డిమాండ్లపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని సంస్థ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విరాట్ హిందూ సంస్థ సభ్యులు అడివేష్, నటరాజ్ కృష్ణ సత్య యాదవ్ సిద్దలింగ నరేష్ కుమార్ మంజునాథ్ శరణబసవ నారాయణ రమేష్ వీరభద్ర గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.

## ఆమదాలవలస మున్సిపల్ ఛైర్మన్ పీఠానికి స్వతంత్ర అభ్యర్థిగా అన్నెపు సూరిబాబు

**- పార్టీలకు అతీతంగా ప్రజాసేవే లక్ష్యం..**

**- త్వరలో నామినేషన్ దాఖలు**



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పీఠానికి స్వతంత్ర అభ్యర్థిగా అన్నెపు సూరిబాబు పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు ఆయన వెల్లడించారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు సూరిబాబు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, పట్టణ అభివృద్ధికి కృషి చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. త్వరలో తన మద్దతుదారులతో కలిసి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఆమదాలవలస మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా అన్నెపు సూరిబాబు బరిలోకి దిగుతుండటంతో స్థానిక రాజకీయాల్లో ఆసక్తి నెలకొంది. ఆయన పోటీ ముమ్ముందు ఎలాంటి రాజకీయ పరిణామాలకు దారితీస్తుందోనన్న చర్చ పట్టణంలో సాగుతోంది.

## రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

**- తీరని శోకంలో తల్లిదండ్రులు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం పెనుబర్తి సమీపంలో జరిగిన రైలు నుండి జారిపడి వంకర రామారావు (40) అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటనతో ఆయన కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. ఆమదాలవలస పట్టణంలోని మెట్టెక్కివలస హట్కో కాలనీకి చెందిన వంకర రామారావు స్టేట్ బ్యాంక్ ఏటీఎం వద్ద సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. డ్యూటీ ముగించుకుని పొందూరు నుండి ఆమదాలవలస వెళ్తుండగా రైలు లో నుండి జారిపడ్డాడు. పెనుబర్తి సమీపంలో జరిగిన ఈ రైలు ప్రమాదంలో ఆయన తన ప్రాణాలు కోల్పోయాడు. రామారావు తల్లిదండ్రులు రాములు, రాములమ్మ. ఆయనకు ముగ్గురు అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు ఉన్నారు. వారందరికీ వివాహాలు కావడంతో తమ తమ తమ కుటుంబాలతో జీవిస్తున్నారు. అయితే రామారావుకు మాత్రం ఇంకా వివాహం కాలేదు. తల్లిదండ్రుల వద్దే ఉంటూ వారికి తోడుగా జీవిస్తున్నాడు. కుటుంబానికి అండగా ఉంటాడనుకున్న కుమారుడు ఆకస్మికంగా మృతి చెందడంతో వృద్ధాప్యంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు తీరని శోకం మిగిలింది. రామారావు మృతితో హట్కో కాలనీలో విషాద వాతావరణం నెలకొంది. స్థానికుల సమాచారం మేరకు ఆమదాలవలస జి.ఆర్.పి.ఎఫ్ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి

**బీసీల రాజకీయ ఎదుగుదలకు అడ్డుకుంటున్న జగన్మోహన్ రెడ్డి**

**స్థానిక ఎన్నికల్లో టిడిపి తరఫున బీసీలకు 34 శాతానికి పైగా టికెట్లను కేటాయిస్తున్న చంద్రబాబు**

**బీసీల ఉఛ్వాస నిచ్వాసల నుండి పుట్టినదే తెలుగుదేశం పార్టీ**

**గాజుల ఖాదర్ బాషా**

**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు.**



**రాయచోటి అక్టోబర్ 10 ప్రజా జ్యోతి** బీసీ రిజర్వేషన్లకు ఇచ్చిన మాటకు కట్టుబడి మడమ తిప్పని నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కరే అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.. ఆదివారం నాడు మంత్రి గారి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం శిరసా వహిస్తుందని బీసీ రిజర్వేషన్ల కొరకు చివరి వరకు న్యాయపోరాటం చేశారని అయినా ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాటకు కట్టుబడి పార్టీపరంగా బీసీలకు 34 శాతం కేటాయిస్తానని చెప్పడం జరిగిందని తెలిపారు బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడమే చంద్రబాబు నాయుడు గారి యొక్క ఏకైక లక్ష్యం అని చెప్పారు బీసీ రిజర్వేషన్లకు జగన్మోహన్ రెడ్డి అడ్డుపడుతున్నారని బీసీలు ఎదగడం జగన్మోహన్ రెడ్డి గారికి ఇష్టం లేదని కానీ టిడిపి ఎల్లప్పుడూ బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పారు గతంలో వైసీపీ ప్రభుత్వం బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకున్నారని బీసీలు అంటే టిడిపి టిడిపి అంటేనే బీసీలు అని చెప్పారు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం వైసీపీ పార్టీకి ఇష్టం లేదని ఏదో వరకంగా అడ్డుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తున్నార ని తెలిపారు మరొక పక్క 16వ ఆర్థిక సంఘం నిధులు రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నారని చెప్పారు వైసీపీ నాయకులకు నిజంగా బీసీలపైన ప్రేమ ఉంటే కోర్టుకు ఎందుకు వెళ్లారని వారి అసమర్థత కప్పిపుచ్చుకునేందుకు మాపై నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని సూటిగా వైసిపి నాయకులకు ప్రశ్నించారుబీసీలకు అండగా నిలుస్తున్న చంద్రబాబు గారికి మరియు లోకేష్ గారికి రాష్ట్ర ప్రజలందరూ కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు బీసీలకు క్షమాపణ చెప్పాల్సిందే జగన్మోహన్ రెడ్డి వారి వైసీపీ నాయకులు. రాజకీయ ప్రాతినిధ్యంలో బీసీలకు తప్పకుండా వారి యొక్క వాటా కల్పించేందుకు చంద్రబాబు నాయుడుగారు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు.. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబశివరెడ్డి జయరాం రెడ్డి మోటికట్ల శివారెడ్డి వెంకటరమణారెడ్డి భాస్కర్ రఫీ తదితరులు పాల్గొన్నారు

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,